


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 21 జూలై 2025 పేజీలు 15


## అస్మిత విమెన్స్ సైక్లింగ్ సిటీ అండ్
# డిస్ట్రిక్ట్ లీగ్ ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: బండ్లగూడ నాగోల్ లోని రీజనల్ ఆఫీస్ సెంట్రల్ వాటర్ బోర్డ్ లో టారవిస్ మాక్స్వెల్ ఆధ్వర్యంలో జరిగిన అస్మిత విమెన్స్ సైక్లింగ్ సిటీ అండ్ డిస్ట్రిక్ట్ లీగ్ నీ ఆదివారం టీ పీ సి సి ప్రధాన కార్యదర్శి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి టోర్నమెంట్ లు మరెన్నో నిర్వహించాలన్నారు. నాగోల్ సీ ఐ సురేష్ నాయక్ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తామన్నారు. ఈ టోర్నమెంట్ లో 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కోశాధికారి హర్ష , శ్రీకాంత్ మన్నేర్, లారినే, శ్రీనివాస్, సంజీవ్ రెడ్డి, శ్రీనివాస్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బోరబండలో అంబరాన్నంటిన
# బోనాల సంబురాలు





ఎర్రగడ్డ.మేజర్న్యూస్.. ఆశాడ మాసం బోనాల సంబురాలు బోరబండలో అంబ రాన్ని అంటాయి. డివిజన్ పరిధిలోని అమ్మవారి ఆలయాలు చూడముచ్చట అలంకరించిన మేరకు మంత్రముగ్ధులు అయిన భక్తులు డప్పువాహిద్దాలు, పోతరాజుల నృత్యాలతో తమ మొక్కులు తీర్చుకున్నారు. వినాయక్నగర్లో గల పోచమ్మ ఆలయం వద్ద స్థానిక కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ ఆద్వర్యంలో మిగతా 2లో

## సింహవాహిని శ్రీమహంకాళి
# అమ్మవారి బోనాల ఉత్సవాలు

- లాల్‌దర్వాజాలోని శ్రీ సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాలకు భారీగా తరలివచ్చిన భక్త జనం
- పోతరాజుల విన్యాసాలు....డప్పు వాయిద్యాలు....యువకుల కేరింతలతో దద్దరిల్లిన లాల్‌దర్వాజా పరిసరాలు





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఆషాడ మాస బోనాల జాతరలో భాగంగా ఆదివారం పాతబస్తీలోని చారిత్రాత్మకమైన సింహవాహీని శ్రీమహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు సంబరాలు వేలాది మంది భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జామునుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి, అమ్మవారికి ప్రత్యేకంగా బోనం,సాక, తొట్టెలును సమర్పించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని ఆలయ కమిటీవారు విద్యుత్ దీపాలతో దేదీవ్యంగా తీర్చిదిద్దారు. అమ్మవారి బోనాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌తోకల్సి అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ,నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి,జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తదితరులు అమ్మవారికి ప్రత్యేకంగా బోనంను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీవారు,ఆలయ అర్చకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు,రాష్ట్ర మంత్రులు, నగర మేయర్ విజయలక్ష్మి,పార్లమెంట్ సభ్యులు,ఏమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తదితరులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మాట్లాడుతూ హైదరాబాద్ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా తెలంగాణ బోనాలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉండడంతో, రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 కోట్ల నిధులను మిగతా 2లో

## తెలంగాణ సంస్కృతికి నిలువుటద్దం పట్టే బోనాల జాతర
### ఎమ్మెల్యే శ్రీ గణేష్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : కంటోన్మెంట్ ప్రజలు నియోజకవర్గ వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ నియోజకవర్గంలోని అన్ని వార్డులు, బస్తీలు, కాల నీలు ప్రజలతో మమేకమై కలియతిరిగి, అమ్మవార్లను దర్శించుకుని, ప్రజలందరూ అమ్మవార్ల అనుగ్రహంతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. పలు దేవాలయాల వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు అత్యంత నియమ నిష్ఠలతో బోనాల పండుగను జరుపుకుంటారని, తెలంగాణ సంస్కృతికి ఈ బోనాలు నిలువుటద్దమని, ఆడపడుచులు అమ్మవార్లకు బోనాలను సమర్పించి, తమ కుటుంబాలు, ప్రజలు బాగుండాలని కోరుకుంటారని, భవిష్యత్తు తరాలు కూడా ఈ సంస్కృతిని ముందుకు తీసుకువెళ్లి తెలంగాణ కీర్తిని మరో మెట్టు పైకి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట నియోజక`వర్గం లోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఆయా బస్తీల కాలనీల పెద్దలు పాల్గొన్నారు.



# తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి - ఆడబిడ్డల ఆత్మ గౌరవానికి ప్రతీక బోనం

## ● ఉత్సవాలలో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు ● స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవందల ఏండ్లుగా వస్తున్న ఆచార సంప్రదాయం, తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి, ఆడబిడ్డల ఆత్మ గౌరవానికి ప్రతీక బోనం అని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ అన్నారు. ఆషాడ మాస బోనాలు కాలనీల వాసులు ఆత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకోవడం సంతోషంగా ఉందని, అమ్మ వారిని ప్రజలందరిని సుఖశాంతులతో ఉండే విధంగా చూడాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మ వారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఆషాడ మాస బోనాల ఉత్సవాలలో భాగంగా వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌ల పరిధిలోని ఎస్‌కెడినగర్‌లోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం, వనస్థలిపురం హుడా కాలనీలోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం, శ్రీ వెంకటరమణ కాలనీలోని మైసమ్మ తల్లి దేవాలయం, ప్రశాంత్‌నగర్ కాలనీలోని శ్రీ కనకదుర్గ దేవాలయాల వద్ద జరిగిన బోనాల ఉత్సవాలలో ఆలయ కమిటి నిర్వాహకుల ఆహ్వానం మేరకు హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు సంజయ్‌కుమార్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీవెంకటరమణ కాలనీ మైసమ్మ దేవాలయం డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు జాలాది రాజేష్ బాబు, ప్రధాన కార్యదర్శి పడమటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొండపల్లి సబితరెడ్డి, కోశాధికారి పసుల భాస్కర్, సహకార్యదర్శి కమటం కృష్ణ, కార్యవర్గ సభ్యులు బొల్లోజు శ్రీనివాస్‌చారి, రాపోలు శివశంకర్, హుడా కాలనీ అధ్యక్షులు జి. ఆనంద్‌రాజ్, కార్యదర్శి సతీష్‌కుమార్, ఆలయ కమిటి అధ్యక్షులు శ్రీనివాస్‌రావు, కార్యదర్శి సత్యనారాయణ, ఎస్‌కెడినగర్ పోచమ్మ దేవాలయం చైర్మన్ ముద్దగౌని శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్‌లో బి.జె.పి.కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు దేవర శ్రీనివాస్ నివాసానికి వచ్చిన ఎం.పి. ఈటల రాజేందర్



సిటీబ్యూరో,మేజర్ న్యూస్ః బోనాల పండుగను పురస్కరించుకుని ఆదివారం కార్వాన్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ దర్బార్ మైసమ్మ ఆలయానికి మల్కాజిగిరి ఎం.పి. ఈటెల రాజేందర్ విచ్చేసి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీవారు ఆయనకు ఘన స్వాగతం పలికి,శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎం.పి. ఈటెల రాజేందర్ స్థానికంగానున్న బి.జె.పి. కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు దేవర శ్రీనివాస్ నివాసానికి విచ్చేసి,అక్కడ జరిగిన బోనాల ఉత్సవాల్లో పాల్గొని,ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా దేవర శ్రీనివాస్ ప్రత్యేకంగా ఎం.పి. ఈటెల రాజేందర్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించి,శ్రీకృష్ణ భగవానుడి కాంస్య విగ్రహాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బి.జె.పి. సీనియర్,జూనియర్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనల్ల పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి తొట్టెలను సమర్పించిన ఆలయ కమిటీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి బి.ఆశోక్-బి.నర్సింగ్‌రావు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బోనాల పండుగను పురస్కరించుకుని ఆదివారం గుడిమల్కాపూర్‌లోని ఇంద్రారెడ్డి పూల మార్కెట్‌లోగల శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో శ్రీనల్ల పోచమ్మ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బి. ఆశోక్,ప్రధాన కార్యదర్శి బి. నర్సింగ్‌రావుల ఆధ్వర్యంలోఅమ్మవారికి తొట్టెల సమర్పణ కార్యక్రమం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ పాల్గొని అమ్మవారి తొట్టెలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేకంగా చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి. నాయకులు ముఖేష్,శివతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సింహవాహిని శ్రీమహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు

**మొదటి పేజి తరువాయి :**
కేటాయించి, బోనాల ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించుకుంటుం దన్నారు. హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ,కూడా పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించారు. అమ్మవారి ఆలయానికి రాష్ట్ర హైకోర్టు జడ్జి ఎస్.నంద,రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,,వాకాటి శ్రీహరి, ఎం.పి.లు,చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, ఏమ్మెల్సీవైస్ చైర్మన్ బండా ప్రకాష్, ఏమ్మెల్సీ కవిత,ఏమ్మెల్యే దానం నాగేందర్,ఆర్థిక కమీషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,మేయర్ గద్వాల విజయలక్ష్మి,టి.టి.డి చైర్మన్ బి.ఆర్. నాయుడు, మాజీ ఏం.పి. అంజన్‌కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ కమీషనర్ వెంకట్రావు,జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పోలీసు అధికారులు,ఆలయ కమిటీ చైర్మన్ బి. మారుతి యాదవ్, బండ్లగూడ మండల తహసిల్దార్ ప్రవీణ్‌కుమార్,కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సుఖంగా జీవించాలి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : ఆషాడ బోనాల పండుగను పురస్కరించుకుని బీహెచ్ఈఎల్ శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి, చందానగర్, నల్లగండ్ల, గుల్మోహర్ పార్క్, రాజీవ్ గృహకల్ప, సందయ్య నగర్, శాంతి నగర్, శివాజీ నగర్, డివిజన్ లోని వివిధ అమ్మవారి దేవాలయంలో నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాల్లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంఐజి ఫేస్ 1 లోని ఎల్లమ్మ తల్లికి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. అనంతరం తారానగర్ శ్రీశ్రీశ్రీ తుల్జభవాని అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గారితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేందుకు వివిధ సంప్రదాయాలను గౌరవించాల్సి ఉందన్నారు. బోనాల వేడుకలకు ప్రాముఖ్యత పెరిగిందని తెలిపారు. కార్పొరేటర్ తో డివిజన్ గౌరవ అధ్యక్షుడు వీరేశం గౌడ్, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గడ్డం రవి యాదవ్, ఆయా టెంపుల్ కమిటీ మెంబర్స్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ద్వారకామయినగర్ కాలనీలో ఘనంగా బోనాల ఉత్సవం

### హాజరైన కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

### అతిథులను సత్కరించిన కాలనీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ద్వారకామయినగర్ కాలనీలో జరిగిన బోనాల ఉత్సవాలలో కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని ఆషాడ మాస బోనాల ఉత్సవాలు కాలనీలలో ఘనంగా జరగడం సంతోషదాయకంగా ఉందని ఈ సందర్భంగా కార్పోరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బోరబండలో అంబరాన్నంటిన బోనాల సంబురాలు

**మొదటి పేజి తరువాయి :**నిర్వహించిన ఉత్సవాల్లో ఎమ్మెల్సీ విజయశాంతి ముఖ్యఅతిధిగా హాజరై బంగారు బోనం సమర్పించిన అనంతరం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ గౌడ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభసభ్యులు అనిల్ కుమార్ యాదవ్ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఎన్ఎస్‌యూఐ అధ్యక్ష్యులు వెంకట్, సాట్స్ చైర్మెన్ శివ సేనా రెడ్డి ముఖ్యఅధిలుగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆహూతులను బాబా ఘనంగా సత్కరించి బోనాల గుర్తుగా మెమెంటోలు అందజేశారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో ఆర్‌టీఐ కమీషనర్ పీ.వి శ్రీనివాస్, కూకట్‌పల్లి కాంగ్రేస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ , రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, ఆలయాల కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో కాంగ్రేస్ పార్టీ నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోనాల జాతర తెలంగాణ సంస్కృతిలో అంతర్భాగమైంది

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : దశాబ్దాల చరిత్ర కలిగిన బోనాల జాతర తెలంగాణ సంస్కృతిలో అంతర్భాగమైందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం శివసత్తుల సందడి, పోతరాజుల విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో బోనాల జాతర ఆదివారం వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నిజాంపేట్ ప్రజలు, నాయకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ కనక దుర్గా అమ్మవారి బోనాల పండుగలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారి ఆశీస్సులు పొందారు. శివశక్తుల శిగాలు, పోతురాజుల నృత్యాలు విక్షించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగకు నియోజకవర్గంలో అన్ని చోట్ల భారీ ఏర్పాట్లు జరిగాయాని కొనియాడారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవార్లనీ దర్శించుకుని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గంప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఆగంపాండు ముదిరాజ్, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, బుచ్చి రెడ్డి, యువకిరణ్ రెడ్డి, శంకర్ యాదవ్, కోలన్ మహిపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్, రాజశేఖర్, సుధాకర్ 191 అధ్యక్షులు, శ్రీహర్ష, ఉదయ్, మూర్గేష్, భూపాల్ గౌడ్, సుధాకర్ రెడ్డి, పరమేష్, రవీందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# కసుకుర్తి డాక్యుమెంటరీకి ఆంధ్రలో బహుమతి!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : విజయనగరం జిల్లా బొబ్బిలి పోలీస్ విభాగం వారు నిర్వహించిన మాదకద్రవ్యాలకు విద్యార్థులు ఆకర్షితులు కాకుండా వారిని సన్మార్గంలో నడిపించేందుకు విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీ వ కుల్ జిందాల్ ఐపీఎస్ "సంకల్పం "అనే బృహత్తర చైతన్య కార్యక్రమాన్ని చేపట్టినారు, ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని విద్యాసంస్థలను, పోలీసు అధికారులు, సిబ్బంది, సందర్శించి మత్తు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరుతూ, వీటిని సేవించడం వలన వారి భవిష్యత్తు ఏ విధంగా నాశనం అవుతుందో తెలిపేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా లఘు చిత్ర పోటీలు నిర్వహించడం జరిగినది, ఈ లఘు చిత్ర పోటీలలో హైదరాబాదు కు చెందిన కళారత్న కసుకుర్తి కృష్ణయ్య నిర్మించి, ఎస్పై పాత్రలో నటించిన చిత్రం "దృఢ సంకల్పం " అనే ఈ షార్ట్ ఫిలిం కి బొబ్బిలి పోలీస్ యంత్రాంగం మెచ్చుకొని, అభినందిస్తు, రాష్ట్ర వ్యాప్తము గ ప్రథమ బహుమతి ని , మత్తు, మాదక ద్రవ్యాల వ్యతిరేక సదస్సు బొబ్బిలి లో ఘనము పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమము బొబ్బిలి పట్టణము లో గల కల్యాణమండపం నందు అద్భుతముగా జరిగినది. ఈ కార్యక్రమం లో గౌరవనీయులు సుమన్ (సినీ యాక్టర్ ), గౌరవనీయులు గోపినాధ్ జట్టి ఐ పీ ఎస్ (విశాఖపట్నం రేంజ్ )గారు, బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ వకుల్ జిందాల్, ( విజయనగరం జిల్లా )ముఖ్య అతిథిలుగ హరైనారు, ఈ కార్యక్రమములో ఇంత గొప్పగా పైన చెప్పిన పెద్దల చేతుల మీదుగా బహుమతి పొందటము నాకెంతో గర్వము గ ఉందని, అలాగే సమాజక స్పృహతో కలిగిన చిత్రాలు మరెన్నో నిర్మించాలని కోరుకుంటూ, నన్ను ఎంతగనో ప్రోత్సాహపరిచిన బొబ్బిలి పోలీస్ విభాగము కార్యక్రమానికి హాజరై విజయ వంతము చేసారు.

## అమ్మవారి ఆలయాన్ని దర్శించిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బోనాల పండుగ సందర్భంగా ఆదివారం ఈస్ట్ ఆనం ద్ బాగ్ డివిజన్ పరిధిలోని పీవీఎన్ కాలనీ లోని అమ్మవారి ఆలయాన్ని కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించి, అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్,నాగేష్,శంకర్ రావు పాల్గొన్నారు.

## గీతం డీమ్డ్ టు బి యూనివర్సిటీ 16వ స్నాతకోత్సవం




హైదరాబాద్,మేజర్ న్యూస్ : గీతం డీమ్డ్ టు బి యూనివర్సిటీ తన 16వ స్నాతకోత్సవాన్ని హైదరాబాద్ క్యాంపస్‌లో నిర్వహించింది. ఈ వేడుకలో 1,526 మంది అండర్ గ్రాడ్యుయేట్, 256 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు 60 మంది పిహెచ్ డి స్కాలర్లకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఎర్రోల్ డిసౌజా అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన నాస్కామ్ మాజీ అధ్యక్షుడు పద్మశ్రీ డాక్టర్ కిరణ్ కార్నిక్ స్నాతకోత్సవ ప్రసంగం చేశారు. అత్యున్నత విద్యా నైపుణ్యాన్ని ప్రదర్శించిన, ఆల్ రౌండ్ ప్రదర్శనకారులకు 23 బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ అవార్డు గ్రహీతలలో మహాలక్ష్మి శివపూర్ (టాపర్, బి.టెక్.), సిమర్‌ప్రీత్ కౌర్ (బి.టెక్ సిఎస్ఇ-ఎఐఎంఎల్), స్నేహ అగర్వాల్ (ఎంబీఏ), షేక్ ముహమ్మద్ షుజాద్ అబ్దుల్లా (ఎం.టెక్ సిఎస్ఇ, ఉత్తమ పిజి ఆల్-రౌండర్ కూడా) ఉన్నారు. ఉత్తమ యుజి ఆల్-రౌండర్ అవార్డును మాషెట్టి వర్షిత్ అందుకున్నారు.

ఈ కార్యక్రమంలోనే ముగ్గురు విశిష్ట వ్యక్తులకు డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డి.లిట్.) ప్రదానం చేశారు. ఈ విశిష్ట వ్యక్తులలో ఇందిరా గాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్ (ఐజిసిఎఆర్) మాజీ డైరెక్టర్ డాక్టర్ బి. వెంకట్రామన్, అతి తక్కువ ఖర్చుతో కూడిన శానిటరీ ప్యాడ్ యంత్రాన్ని కనుగొన్న అరుణాచలం మురుగనాథం, సీనియర్ బ్యూరోక్రాట్ మరియు మాజీ ప్రభుత్వ కార్యదర్శి ఆర్. వెంకటేశ్వరరావు ఉన్నారు.వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా మాట్లాడుతూ, "ఒకరి పై ఒకరు ఆధారపడటం మరియు అనిశ్చితితో రూపుదిద్దుకున్న ప్రపంచంలో, విజయం అనేది ఎప్పుడూ విఫలం కాకుండా ఉండటం గురించి కాదు, స్థిరత్వం , సానుభూతి మరియు కలిసి పనిచేసే సామర్థ్యంతో ముందుకు సాగడం గురించి" అని అన్నారు.గీతం అధ్యక్షుడు మరియు పార్లమెంటు సభ్యుడు (విశాఖపట్నం) ఎం. శ్రీభరత్ మాట్లాడుతూ, " పెద్ద కలలు కనండి. మీలో కొంతమందిని ముఖ్య అతిథులుగా ఇక్కడకు తిరిగి రావడం చూడాలని నేను ఆశిస్తున్నాను" అని అన్నారు.నాస్కామ్ మాజీ అధ్యక్షుడు మరియు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కిరణ్ కార్నిక్, గ్రాడ్యుయేట్లు సాంప్రదాయ విజయానికి మించి ఆలోచించాలన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా అవకాశాలు ఇప్పుడు లభిస్తున్నాయని, కానీ మీరు నేర్చుకుంటూ ఉంటేనే వాటిని అందుకోగలరన్నారు. మీరు ఏఐతో పని చేయకపోతే, మీరు అస్సలు పని చేయలేకపోవచ్చని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు తమ కెరీర్‌లలో ఆవిష్కరణ, మర్యాద మరియు సామాజిక బాధ్యతను కేంద్రంగా ఉంచాలని కోరారు.



ఆదివారం పుప్పాల గుడాలోని బంగారు మైసమ్మ ఆలయంలో ఘనంగా బోనాల పూజ జరిగింది. భక్తులు అమ్మవారికి బోనం, చీరలు, నైవేద్యం సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మణికొండ బీజేపీ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్ కుమార్,ఆలయ నిర్వాహకులు వినోద్ కుమార్, మహేశ్చందర్ రెడ్డి, గురువరాజు తదితరులు పాల్గొన్నారు.హైదరాబాద్,మేజర్ న్యూస్ :

## అమ్మవారిని దర్శించుకున్న ఆర్టీఐ కమీషనర్, ఫిల్మ్ ఛాంబర్ పెద్దలు





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : బోనాలు సందర్భంగా చిత్రపురి కాలనీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ వల్లభనేని ఆధ్వర్యం లో చిత్రపురి కాలనీలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్టీఐ కమీషనర్ దంపతులు సృజన పీవీ శ్రీనివాస్, ఫిల్మ్ ఛాంబర్ పెద్దలు భరత్ భూషణ్, దామోదర ప్రసాద్, ప్రసన్న కుమార్, సి. కళ్యాణ్, భరద్వాజ్, ఎన్.శంకర్, అధ్యక్షులు వల్లభనేని హైమాంజలి అనిల్ కుమార్ దంపతులు, ప్రముఖ రాజకీయ, సినిమా ప్రముఖులు పాల్గొన్నారు.

## అమ్మవారికి బోనం



బోనాల పండుగ సందర్భంగా ఆదివారం వెంకటగిరిలోని శ్రీశ్రీశ్రీ విజయ కనక దుర్గ పోచమ్మ అమ్మవారికి కుటుంబ సభ్యులతో కలిసి బోనం సమర్పించి అమ్మ వారిని దర్శనం చేసుకున్న బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యవర్గ సభ్యులు బడుగుసతీష్.. వెంగళరా వునగర్, మేజర్‌న్యూస్:

## ఆషాఢమాసం ... అమ్మవారికి బోనం





బోనాల పండుగ సందర్భంగా మధురానగర్‌లోని నాగలక్ష్మి అమ్మవారికి బోనం సమర్పిస్తున్న ఎం.శ్రీకాంత్‌రెడ్డి కుటుంబసభ్యులు. వెంగళ రావునగర్, మేజర్‌న్యూస్:

## 2 పుస్తకాల ఆవిష్కరణ..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : వాల్మీకంటే ఇష్టం గర్వంగా వుంది..వాల్మీకీ దాసరి రాజగోపాల్ రచన ఆవిష్కరణ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని కల్చరల్ సెంటర్ కళాభారతి లో జరిగింది.4 నవలలను కల్పి 1 పుస్తకంగా తీసుకువచ్చారు.స్త్రీల పట్ల రచయిత అభిమానం ప్రత్యేకమన్నారు.ప్రేమతో చైతన్యం ద్వారానే సమాజం వర్ధిల్లుతుందని రచయిత చెప్పడం మానవ సంబంధాల్లో స్త్రీల వ్యక్తిత్వాన్ని గోపాల్ గొప్పగా ఈ చలన సూత్రాన్ని పట్టుకున్నారని ఇనాక్ చెప్పారు.మహర్షి వాల్మీకీ కల్చరల్ సర్వీస్ ఆర్గనైజేషన్ పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కవిసమ్మేళ్ళనం నిర్వహించారు.కవిత్వంలో లోనే కాక జీవితంలో చెప్పింది ఆచరించాలని ఇనాక్ సూచించారు.మానవత్వం నిలుపుకో- డా. వీడీ రాజగోపాల్ బీవల్లంకి ఫిట్ట బాల సాహిత్యం రచన గద్వాల సోమన్న...ఈ పుస్తకాలను ఈ సభలో ఆవిష్కరించారు.

## బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2025కు మధురానగర్ ఇండోర్‌స్టేడియం చిన్నారులు

- పోటీలకు 31 మంది విద్యార్థుల ఎంపిక
- నేడు జేఎన్‌టీయూలో జరుగనున్న పోటీలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: "ఇంటర్‌స్కూల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2025" పోటీలకు మధురానగర్ కు చెందిన 31 మంది చిన్నారులు ఎంపికయ్యారు. వీరంతా మధురానగర్ దండు చిన సత్యనారాయణ రాజు ఇండోర్ స్టేడియంలో కోచ్ శేషు వద్ద బ్యాడ్మింటన్‌లో శిక్షణ పొందారు. 9 సంవత్సరాల వయసు నుండి 17 సంవత్సరాల ఏజ్ గ్రూప్‌లో ఎంపికైన వీరంతా ఈనెల 21న (సోమవారం) జేఎన్‌టీయూలోని ఎస్ఎల్‌వీ ప్రొ. అకాడమీలో జరగనున్న ఇంటర్ స్కూల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొననున్నట్లు మధురానగర్ సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు పేర్కొన్నారు. పోటీలకు వెళ్లనున్న విద్యార్థులు ఆధార్‌కార్డు, స్కూల్ ఐడీని తప్పనిసరిగా తీసుకువెళ్లాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

# ఎల్బీనగర్‌లో బోనాల సందడి

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :బోనాల పండుగ సందర్భంగా డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో జరిగిన ప్రత్యేక పూజల్లో జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. కాకతీయ కాలనీ,మాల్ మైసమ్మ దేవాలయం, గ్రీన్ పార్క్ కాలనీ, తపోవన్ కాలనీ, వైయస్సార్ గార్డెన్, దానాపురం కాలనీలలో జరిగిన బోనాల ఉత్సవాల్లో ఆయన పాల్గొని అమ్మవారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్న పెద్ద తరతమేం లేకుండా ఉత్సాహంగా భక్తులతో కలిసి పండుగ వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ హనుమాన్ దేవస్థానం ఈవో ప్రేమ్ కుమార్ , కాంగ్రెస్ నాయకులు పలుసం శ్రీధర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, కాలనీ సభ్యులు కృష్ణ రెడ్డి, రమేష్, వెంకటేష్ గౌడ్, రవి యాదవ్, జగన్ రెడ్డి, బల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మనోజ్ పాల్గొన్నారు.

# ఇతరుల కోసం బతికేవారే మహాత్ములు

## గురుపూర్ణిమ మహోత్సవంలో డాక్టర్ కేవీ రమణాచారి



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 20 : మనకోసం మనం బతికితే మనుషులవుతారని కానీ ఇతరుల కోసం బతికినప్పుడే మహాత్ములు అవుతారని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారుడు డా. కె.వి.రమణ చారి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కనకదుర్గ నృత్య విభావరి ఆధ్వర్యంలో గురుపూర్ణిమ మహోత్సవం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెవి రమణాచారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సనాతన ధర్మాన్ని చిన్నప్పటినుంచె పిల్లలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువకళావాహిని అధినేత స్వర్గీయ లయన్ వై.కె.నాగేశ్వర రావు అవార్డును కుసుకు కమలారత్నం మోమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు లయన్ డా. కుసుమ భోగరాజుకు ప్రధానం వేశారు. తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రఖ్యాత గాయని వెంపటి శ్రీవల్లి శర్మ పాల్గొన్నారు. కనకదుర్గ నృత్య విభావరి డైరెక్టర్ లయన్ నిర్మలా ప్రభాకర్ సభను సమన్వయం చేశారు. అనంతరం కూచిపూడి నాట్య గురువులు లయన్ నిర్మలా ప్రభాకర్, ప్రసన్నరాణి , డా. పి. రమాదేవి, డా. నిర్మల విశ్వేశ్వర రావు , డా. అంజు బాబుకు కనకదుర్గ నృత్యవిభావరి శిష్యులచే గురువులకు గురు సత్కారం చేశారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

### ఇంద్రారెడ్డి పూల మార్కెట్‌లోగల శ్రీనల్ల పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః బోనాల పండుగను పురస్కరించుకుని ఆదివారం గుడిమల్కాపూర్‌లోని ఇంద్రారెడ్డి పూల మార్కెట్‌లోగల శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో శ్రీనల్ల పోచమ్మ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బి. ఆశోక్,ప్రధాన కార్యదర్శి బి. నర్సింగ్‌రావుల ఆధ్వర్యంలో ఘనంగా బోనాల ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేకంగా చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి. నాయకులు ముఖేష్,శివతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### మెహిదీపట్నం రింగ్‌రోడ్డులో గల శ్రీబంగారు మైసమ్మ దేవాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాల సంబరాలు



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః మెహిదీపట్నం రింగ్‌రోడ్డు మారుతినగర్‌లోని చారిత్రాత్మకమైన శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ ఎన్. కిషన్ సింగ్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీవారు ప్రత్యేకంగా తగిన ఏర్పాట్లు చేపట్టారు. ఉదయంనుంచే అమ్మవారికి స్థానిక కాలనీవాసులు ,బస్తీవాసులు భారీగా తరలివచ్చి, అమ్మవారికి బోనం,సాకను సమర్పించి,తమ మొక్కుబడిన చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కిషన్‌సింగ్ అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఎన్.రమేష్ సింగ్,ఉపాధ్యక్షులు ఎన్. కమల్‌సింగ్,కార్యదర్శి బినేష్‌సింగ్,జాయింట్ సెక్రె టరి ఆశిష్ సింగ్,రోహిత్ సింగ్, కోశాధికారి విక్రంసింగ్,సంఘ సేవకుడు హెచ్. మున్నాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆకట్టుకున్న మనీష్ కుమార్ భరతనాట్య అరంగేట్ర ప్రదర్శన





రవీంద్ర భారతి, జూలై 20 : ప్రముఖ నృత్య కళాకారుడు మనీష్ కుమార్ భరతనాట్య అరంగేట్ర ప్రదర్శన ఆయన స్కూల్ ఆఫ్ మూమెంట్ సంస్థ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ భాష సంస్కృతి శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనీష్ కుమార్ కూచిపూడి నృత్య కళాకారుడుగానే కాకుండా తెలుగు సినిమా ‘ఓం భీమ్ బుష్’ లో ‘సంపంగి’ పాత్రను సున్నితంగా పోషించి అనేక మంది హృదయాలను దోచుకున్నారని తెలిపారు. మనీష్ సాంప్రదాయ నృత్యంపై మక్కువతో నాట్యంపై ఆసక్తిని పెంచుకొని రాణించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు ప్రదర్శించాలని ఆకాంక్షించారు. సభకు ముందు మనీష్ ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కూచిపూడి గురువులు సంధ్యారాజు, ప్రమోద్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందరిని చల్లంగా చూడు తల్లి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బోనాల పండుగ ను పురస్కరించుకొని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ దంపతులు డివిజన్ లో ని వివిధ గుడులను సందర్శించి అమ్మవారిని పూజించారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్లోని ప్రజలందరినీ చల్లంగా చూడాలని , ఆ తల్లిని కార్పొరేటర్ దంపతులు వేడుకున్నారు. అనంతరం వివిధ ఆలయాల కమిటీ వారు కార్పొరేటర్ దంపతులను ప్రత్యేకంగా సన్మానించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఆషాఢ మాసం బోనాలు తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక భాగమని కొనియాడారు. బస్తీలన్నీ అమ్మవారి నామస్మరణ, బోనాలు ఎత్తే మహిళలు, పోతురాజుల ఆటపాటలు, ప్రజల ప్రత్యేక మొక్కులతో అంగరంగ వైభవంగా జరుపుకోవడం దశాబ్దాల ఆనవాయితీగా చెప్పారు. భిన్న సాంప్రదాయాల వ్యక్తులు ఐక్యమత్యంగా బోనాలను ఘనంగా నిర్వహించుకోవడం గొప్ప విశేషమని కార్పొరేటర్ దంపతులు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, మహేష్, ప్రియ రాజ్, రమేష్, జైస్వాల్, సాయి, బిండియా, సుజాత, అనూష, అభిషేక్, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు

### అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆషాడ మాస బోనాల ఉత్సవాలలో భాగంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో జరిగిన బోనాల ఉత్సవాలలో కార్పొరేటర్ పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. డివిజన్ పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్, బిఎన్‌రెడ్డినగర్ ఫేస్ –3, సాగర్ హౌజింగ కాంప్లెక్స్, శ్రీపురం కాలనీ, హరిహరపురం కాలనీ, టీచర్స్ కాలనీ, సాయిరాంకాలనీ, దుర్గాసాయినగర్, సాయిగార్డెన్స్, మెడికల్ అండ్‌హెల్త్ కాలనీ, స్నేహమయినగర్, గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, పాపిరెడ్డి కాలనీ, ఆఫీసర్స్ కాలనీ, దేవాలయాలలో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్భంగా అమ్మ వారిని వేడుకున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, పవన్‌రెడ్డి, శ్రీదర్‌రావు, ఓబిసి మోర్చా అధ్యక్షులు మహేష్‌గౌడ్, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక : ఎంపీ ఈటల రాజేందర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బోనాలు పండుగ తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం బోనాల పండుగ సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు దేవాలయాలను ఆయన సందర్శించుకున్నారు. పాత మల్కాజిగిరిలో అతి పురాతనమైన శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, మల్కాజిగిరిలో అతి పురాతనమైన చారి త్రత్మకమైన ఉజ్జయని అమ్మవారి దేవాలయా న్ని సందర్శించుకోవటం తన అదృష్టమన్నా రు. బోనాల ఉత్సవాలను శాంతియుతంగా కలిసి మెలిసి జరుపుకో వాలని కోరుతూ, భక్తులకు, నియోజకవర్గం ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీని పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు వీకే మహేష్ ముదిరాజ్, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు జి.రామకృష్ణ,బీజేపీ నాయ కులు జీడి బాలచందర్ గౌడ్, బక్కనాగరాజు, మేకల మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడ్ మెట్ లో...బోనాలు ఉత్సవాలు పురస్కరించుకుని ఆదివారం నేరేడ్ మెట్ లోని శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ కట్ట మైసమ్మ దేవాలయాన్ని మల్కాజిగి రి ఎంపీ ఈటల రాజేందర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కు ఆయన హజరైనారు. ఈ పూజా కార్యక్ర మంలో నేరేడ్ మెట్ కార్పొరేటర్ మీన ఉపేం దర్ రెడ్డి, మురళీయాదవ్, చంద్రశేఖర్ యాద వ్, మహిపాల్ రెడ్డి, సూరి, లక్ష్మణ్, బీజేవైఎం సాయి తదితరులు పాల్గొన్నారు.



# అప్రైజర్స్ ఉద్యోగ భద్రత కోసం ఎఐబిఇ కృషి చేస్తుంది




- తగిన గౌరవం, మెరుగైన చార్జీలు, పని గంటల విధానం కోసం పోరాడుతాం
- అప్రైజర్లు యూనియన్ ఏర్పాటు చేసుకోవడంలో తొలి అడుగు పడింది
- ఎ ఐ బి ఇ ఎ కార్యదర్శి, టి ఎ బి జి ఎ ఎఫ్ అధ్యక్షులు బి.ఎస్.రాంబాబు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బ్యాంకులలో పనిచేస్తున్న అప్రైజర్స్ కు ఉద్యోగ భద్రత, మెరుగైన అప్రెయిజర్ చార్జీల చెల్లింపు, తగిన గౌరవం, పని గంటల విధానం కోసం ఎ ఐ బి ఇ ఎ తన వంతు కృషి చేస్తుందని అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల అసోసియేషన్ (ఎ ఐ బి ఇ ఎ) కార్యదర్శి, తెలంగాణ ఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రెయిజర్ ఫెడరేషన్ (టి ఎ బి జి ఎ ఎఫ్) అధ్యక్షులు బి.ఎస్.రాంబాబు అన్నారు. ట్రేడ్ యూనియన్ నిర్మాణం సందర్భంగా ఉద్యోగులు, కార్మికులకు యాజమాన్యాలు, పాలకుల నుంచి కష్టనష్టాలు, విమర్శలు తప్పవని, వాటన్నింటినీ తట్టుకుని అప్రైజర్లు మనోధైర్యంతో యూనియన్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా వారి సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న పోరాటంలో తొలి అడుగు పడిందన్నారు. తెలంగాణ యూనియన్ బ్యాంక్ గోల్డ్ అప్రైజర్స్ యూనియన్ మొదటి విస్తృతస్థాయి సమావేశం ఆదివారం హైదరాబాద్ లో ని పర్వానా హాల్ లో జరిగింది. సమావేశానికి తెలంగాణ ఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎ.రాఘవాచారి అధ్యక్షత వహించగా, సమావేశాన్ని ఉద్దేశించి బిఎస్ రాంబాబు, ఎ పి టి బి ఇ ఎఫ్ అధ్యక్షులు టి.రవీంద్రనాథ్, యు బి ఏ ఈ యు టి ఎస్ ప్రధాన కార్యదర్శి సమద్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షులు వి.రాఘవాచారి, విశ్వకర్మ ఆత్మగౌరవ భావన ట్రస్ట్ చైర్మన్ ఎల్.వెంకటాచారి, హైకోర్టు న్యాయవాదులు రఘునాథ్, పి.శ్రీనివాస్, కె అనంత చారి ప్రసంగించారు. తొలుత బి.ఎస్.రాంబాబు ప్రసంగిస్తూ.. దేశంలో, రాష్ట్రంలో పాలకులు అనుసరించే ప్రజా వ్యతిరేక ఆర్థిక విధానాల ఆధారంగానే బ్యాంకులో ఆర్థిక సంస్థలు పనిచేస్తాయని అందులో భాగంగానే ఉద్యోగులకు అనేక సవాళ్లు, సమస్యలు ఎదురవుతాయన్నారు. అప్రైజర్స్ యూనియన్ సభ్యులంతా తమ సమస్యల పరిష్కారం, డిమాండ్ల సాధన కోసం బ్యాంకింగ్ రంగం చట్టాలు, పని విధానాలపై పూర్తి అవగాహన పెంచుకుని ఐక్యంగా ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలను సమర్థవంతంగా ముందుకు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో బ్యాంకింగ్ రంగం, ఉద్యోగుల సమస్యలపై యాజమాన్యాలు, పాలకులు బ్యాంకు ఉద్యోగుల యూనియన్ చర్చలు జరిపి పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారం చేసుకునేవని, ఇటీవలి కాలంలో బ్యాంకుల యజమాన్యాలు, పాలకులు ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు కూడా నిరాకరిస్తుండడం గర్హనీయమన్నారు. ఫలితంగా అనేక సవాళ్లు, సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దేశంలో రూ.400 లక్షల కోట్ల సంపదను సృష్టిస్తున్న కార్మికులకు ఆ సంపదలో భాగం ఉండడంలేదని, దాని వల్ల వారికి ప్రయోజనాలు కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, కార్మికులు మరింత ఐక్యంగా ఉధృతమైన పోరాటాలతో యాజమాన్యాలు, పాలకుల మెడలు వంచి తమ హక్కుల, ప్రయోజనాలను పరిరక్షించుకోవాలన్నారు. టి రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. గోల్డ్ అప్రైజర్స్ తమ సమస్యల పరిష్కారం కోసం తొలుత వారి పని పరిస్థితులు, అందుకు ఉన్న చట్టాలు, పని విధానం తదితర అంశాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. వివిధ బ్యాంకుల్లో ఉన్న ఒప్పందాలను అధ్యయనం చేసి అప్రైజర్లు అన్ని బ్యాంకులలో ఒకే విధమైన అప్రైజర్ చార్జీలు పొందేందుకు, రెన్యువల్ విధానాన్ని అనుసరించేందుకు, పని పరిస్థితులను మెరుగు పరుచుకునేందుకు కృషి చేయాలని, ఇందుకు ఏ పీ టి బి ఈ ఎఫ్ అండగా ఉంటుందని చెప్పారు. సమావేశంలో టి ఏ బి జి ఏ ఎఫ్ ముఖ్య సలహాదారులు టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కె.విజయ్ కుమార్, కోశాధికారి ఆ ర్.సతీష్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస చారి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎ.అనంత రాములు, కార్యవర్గ సభ్యులు, పి.శ్రీకాంత్, జి.నాగరాజు, యు బి ఏ ఈ యు టి ఎస్ కార్యదర్శులు కె.రాజేష్ కుమార్ పి.సుధాకర్ రెడ్డి, పి.శ్రీకాంత్, వి.రాజేష్ మనోజ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నం: ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



- మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే, మాజీ మేయర్ కుటుంబం
- అమ్మవారికి బోనం సమర్పించిన మాజీ మేయర్ కావ్య

జవహర్ నగర్, మేజర్న్యూస్: ఆషాడ బోనాల ఉత్సవాల్లో భాగంగా మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషనల్లోని శ్రీమహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ...బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నం అని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. మాజీ మేయర్ మేకల కావ్య అమ్మవారికి బోనం సమర్పించారు. కుటుంబసమేతంగా అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం ఎమ్మెల్యే పలు ఆలయాలను సందర్శించి అమ్మవార్లను దర్శించుకున్నారు. జిల్లా నాయకులు మేకల అయ్యప్ప, డాక్టర్ ఆలూరి రాజశేఖర్, భాషవోని కొండల్ముదిరాజ్, మునిగాల సతీష్కుమార్, రెడ్డిశెట్టి మహేష్, బండకింది ప్రసాద్గౌడ్, సింగనన బాలరాజ్ పటేల్, పిన్నోజు సుధాకర్చారి, బండి నవీన్గౌడ్, ఆశోక్, ఆరూరి నర్సింహ, హోటల్ సత్యనారయణ, బాస్కర్, భార్గవరాం, ప్రవీణ్కుమార్, సత్యనారయణ, శోభారెడ్డి, కేతమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.



# ఆషాడమాస బోనాల పండుగ సందర్బంగా అమ్మవారిని దర్శించుకున్న జిల్లా గణేష్ నేత



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఎల్లమ్మ, పోచమ్మ, మహంకాళి, మరెమ్మ, నాగమ్మ దేవాలయాల్లో నిర్వహించిన ఆషాఢమాస బోనాల పండుగ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు జిల్లా గణేష్ నేత ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరిపైన ఉండాలని అందరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉండేవిదంగా అమ్మవారి చల్లని చూపు మన అందరి పైన ఉండాలని అమ్మవారిని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, సంగమేష్, రవీందర్, యాదగిరి శ్రీను,జనార్ధన్, మల్లేష్, నాగరాజు, రవి, వెంకటకృష్ణ రాజు నరేష్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

వెంగళరావునగర్ శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో

# ఘనంగా బోనాల ఉత్సవాలు

హాజరైన మాజీ ఎంపీ కేకే



వెంగళరావునగర్, మేజర్న్యూస్: వెంగళరావునగర్లోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మాజీ రాజ్యసభ సభ్యులు కే.కేశవరావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ ఇ.నర్సింగ్రావు, సభ్యులు నారాయణ్, బీవీ సింగ్, రాజేశ్వర్రావు, మారుతిరావు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ ఇ టెక్నో స్కూల్ వివేకానంద నగర్ బ్రాంచ్లో ఘనంగా బోనాల సంబరాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ బ్రాంచ్ నారాయణ స్కూల్లో బోనాల పండుగ సంబరాలు అంబరాన్నీ అంటాయి. ఈ ఉత్సవంలో విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలు ధరించి బోనం తయారీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా పోతరాజుల వేషాదరణతో విద్యార్థులు సందడి చేశారు. తాళాలు కొడుతూ, నృత్యం చేస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్వేత ముందుండి పాల్గొన్నారు. తరువాత ఉపాధ్యాయులు బోనాల విశిష్టత గురించి వివరించారు. విద్యార్థుల ఉత్సాహం, ప్రదర్శనలు అందరి హృదయాలను కదిలించాయి. పాఠశాల అంతా సందడిగా పండుగ వాతావరణం తలపించింది.



# అగర్వాల్ సమాజ్ సభ్యత్వాన్ని పెంచుతాం

## • తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా • తెలంగాణ సభ్యుల కార్యనిర్వాహక కమిటీ తొలి సమావేశం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అగర్వాల్ సమాజ్ సభ్యత్వాన్ని పెంచుతామని తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా అన్నారు. రాఘవ్ రత్న టవర్‌లో ఉన్న అగర్వాల్ సమాజ్ మీటింగ్ హాల్‌లో అగర్వాల్ సమాజ్ తెలంగాణ కేంద్ర కమిటీ సభ్యుల కార్య నిర్వాహక కమిటీ తొలి సమావేశం జరిగింది. అగ్రసేన్ మహారాజ్ పూజతో సమావేశం ప్రారంభమైన తర్వాత సమాజ కార్యదర్శి వికాస్ కుమార్ కేశన్ సమాజ పదాధికారులను వేదికపైకి ఆహ్వానించి సమావేశానికి హాజరైన కేంద్ర కమిటీ సభ్యులందరికీ స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా అగర్వాల్ సమాజ్ భవిష్యత్ ప్రణాళికల గురించి వివరించారు. సభ్యత్వ ప్రచారాన్ని పెంచాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యదర్శి గత సమావేశ నివేదికను సమర్పించి ఆమోదం పొందారు. అనంతరం నామినేటెడ్ సభ్యులను ప్రకటించారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ శాఖ నుండి సురేష్ టాండన్, ఆబిడ్స్ శాఖ నుండి సూర్య కమల్ గుప్తా, హైదర్‌గూడ నుండి రితేష్ అగర్వాల్, శాలిబండ శాఖ నుండి ప్రేమ్ అగర్వాల్‌లను కేంద్ర కమిటీ నామినేటెడ్ సభ్యులుగా తీసుకున్నారు. సమాజం ఏర్పాటు చేసిన 41 కమిటీల గురించి ఆయన సమాచారం అందించారు. సమాజ ఉపాధ్యక్షుడు రూపేష్ కుమార్ అగర్వాల్ కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు , కేంద్ర కమిటీ సభ్యుల చేత ప్రమాణం చేయించారు. ఈ సమావేశంలో సభ్యత్వ రుసుమును ఒక సంవత్సరానికి రూ. 350 , రెండు సంవత్సరాలకు రూ. 21కి తగ్గించడంపై చర్చించారు. అగర్వాల్ సమాజ్ ఎన్నికలలో కేంద్ర కమిటీ యొక్క నిష్క్రమించే అధ్యక్షుడికి, మాజీ అధ్యక్షుడికి, శాఖ యొక్క నిష్క్రమించే అధ్యక్షుడికి ఓటు హక్కు కల్పించడం, కుటుంబంలో 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి సభ్యత్వం తప్పనిసరి చేయడం, 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు (మైనర్‌లు) ఉన్నవారికి ఉచితంగా సభ్యత్వం కల్పించడం వంటి సమస్యలపై చర్చ జరిగింది. సమాజంలోని సభ్యులందరితో కలిసి పనిచేస్తున్న ఉద్యోగుల కోసం ప్రివిలేజ్ కార్డును అందించడం, రాజ్యాంగంలోని ఆర్టికల్ నంబర్ 3 సవరణ, కొత్త కార్యవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించిన 30 రోజులలోపు మొదటి కేంద్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించడం వంటి సమస్యలను కూడా సమావేశంలో చర్చించారు. సమావేశంలో అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షుడు రూపేష్ కుమార్ అగర్వాల్, కార్యదర్శి వికాస్ కుమార్ కేసన్, సహ-కార్యదర్శి డాక్టర్ సీమా జైన్, కోశాధికారి అచల్ గుప్తా, నిష్క్రమించే అధ్యక్షుడు మనీష్ కుమార్ అగర్వాల్, కె ఎస్ మనోజ్ మిట్టల్, సుశీల్ జేజాని, పూజా గుప్తా, హనుమాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది డా. శ్రీనివాస్ కావేటికి నెల్సన్ మండేలా అవార్డు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కావేటి లా ఇంటర్నేషనల్ ప్రధాన భాగస్వామి, ప్రమోటర్ అయిన ప్రముఖ అంతర్జాతీయ న్యాయవాది డా. శ్రీనివాస్ కావేటికి, నెల్సన్ మండేలా ఇంటర్నేషనల్ డే సందర్భంగా ప్రఖ్యాత ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయం వారు, యునైటెడ్ కింగ్ డమ్ లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో నెల్సన్ మండేలా అవార్డు, ఆక్స్ఫర్డ్ మేయర్, లుబ్నా అర్షద్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఇది అంతర్జాతీయ మానవహక్కుల పరిరక్షణ, అంతర్జాతీయ న్యాయ సంస్కరణలు, సామాజిక న్యాయ ఉద్యమాల్లో డా. కావేటి చేసిన విశేష కృషికి గుర్తింపుగా లభించింది. చట్ట పాలనను నిలబెట్టేందుకు మరియు ప్రపంచవ్యాప్తంగా న్యాయసేవలు అందరికీ అందుబాటులో ఉండేలా చేయడంలో ఆయన రాజీ లేకుండా చేసిన అనేక దశాబ్దాల అవిరామకృషికి ఫలితంగా ఆయనకు ఈ గౌరవం లభించింది. ఈ వేడుకకు ప్రత్యేకంగా 72వ అంతర్జాతీయ మిస్ వరల్డ్ పోటీలకు ఫ్రాన్స్ తరపున పారిస్ నుండి విచ్చేసిన మిస్ ఫ్రాన్స్ అగాథే కొయే మరియు మిస్ గ్రీస్ స్టెల్లా మిచైలిడూ హాజరయ్యారు. మిస్ అగాథే కొయే, స్టెల్లా మిచైలిడూ, నెల్సన్ మండేలా సిద్ధాంతాల పట్ల సంఘీభావం వ్యక్తం చేయడమే కాక, ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ గొంతుకలను జతచేశారు. ఈ సందర్భంగా డా. కావేటి మాట్లాడుతూ నెల్సన్ మండేలా పేరుతో ఈ అవార్డు పొందడం తనకు ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. భారతీయ వారసత్వం గల నేను యుకె లో ఈ అవార్డు పొందడం ఎంతో గర్వంగా ఉంది. న్యాయానికి రాజీ లేదు, చట్టరంగం లోని మన కృషి అణగారిన వర్గాలకు బలమైన స్వరమివ్వాలి అన్నారు. కావేటి లా ఇంటర్నేషనల్ డా. కావేటి విజన్ కు వెన్ను దన్నుగా నిలుస్తూ, నైతిక న్యాయవాదన ప్రపంచ న్యాయ సహకార లక్ష్యాల సాధనలో ఆయన అచంచల నిబద్ధతకు అలుపెరుగని మద్దతిస్తూ ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి బోనాలు

## తరలివచ్చిన భక్తజనం




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని జేఎన్టీయూ రోడ్ లో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో బోనాల పండగ ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షులు సత్తిరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ బోనాల పండుగలో పోచమ్మ తల్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా బోనాల పండుగ సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్, జనసేన కూకట్ పల్లి నియోజకవర్గం నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, కెపిహెచ్బి. కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు లతోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు గంధం యేసు రాజు, శ్యామల రాజు, అరవింద్ రెడ్డి, రాజు, పిడికిటి గోపాల్ చౌదరి, శివ చౌదరి, కాపు సంఘం అధ్యక్షులు భరత్ కుమార్ లు శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేలాది మందికి అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత విభావరి అందరినీ ఆకట్టుకుంది. శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు సత్తిబాబు, కార్యదర్శి పూచా రాంబాబు (బుట్టో), కోశాధికారి నూతి రాంబాబు నాయుడు, ఉపాధ్యక్షులు సీతారాం రెడ్డి, సంయుక్త కార్యదర్శి, రాయుడు, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, రాంబాబు, బద్రుడు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ డివిజన్‌లో ప్రతి అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన వంశీ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బోనాల పండుగ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్లోని వివిధ కాలనీలలో ఉన్న అమ్మవారి ఆలయాలను బిజెపి డివిజన్ అధ్యక్షుడు వంశి రెడ్డి సందర్శించి బోనాల సంబరాల్లో పాల్గొని డివిజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరిపై ఉండి రాష్ట్రం రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో వర్షాలు విస్తారంగా పడి పంటలు సుభిక్షంగా పండి రాష్ట్రం పచ్చగా ఉండేటట్టు చూడాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# మల్కాజిగిరిలో ఘనంగా బోనాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధి లోని పలు ప్రాంతాలలో ఆది వారం బోనాల పండుగను ప్రజలు తమ సంప్రదాయబద్ధంగా ఘనంగా జరుపుకు న్నారు. మహిళలు తలపై బోనం ఎత్తుకుని ఊరేగింపుగా వచ్చి భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించారు. డప్పు వాయిద్యాలు, పోతురాజు విన్యాసాలు, శివసత్తుల పూన కాలతో అంగరంగ వైభవంగా బోనాల ఉత్స వాలను జరుపుకున్నారు. పాత మల్కాజిగిరి లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అదే విధంగా మూడుగుళ్ళు దేవాలయం సందర్శించి అమ్మవారి దర్శనం చేసుకుని ఆశీర్వాదం తుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు, మల్కాజిగిరి డివిజన్ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేటర్ శ్రవ ణ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల ఉత్సవాలు

### సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్



నల్లకుంట, మేజర్ న్యూస్: భోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ పేర్కొన్నారు. న్యూ నల్లకుంట,నర్సింహ్మా బస్తీ లోని పోచమ్మ ఆలయం, విద్యానగర్ లోని కట్ట మైసమ్మ ఆలయం, నల్ల పోచమ్మ ఆలయాలలో కొలువైన అమ్మవార్లకు ఆయన కుటుంబ సభ్యులతో కలిసి బోనాలు సమర్పించారు . సంప్రదాయ బద్ధంగా తోట్టేల కట్టి,సాకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన సంస్కృతి, సాంప్రదాయాలను నెటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని వివరించారు.

# అంగరంగ వైభవంగా శంకేశ్వర్ బజార్‌లో శాకంబరి ఉత్సవాలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : శంకేశ్వర్ బజార్ క్రాస్ రోడ్ లోని శ్రీ భవాని శంకర పోచమ్మ దేవాలయంలో శాకంబరి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. విగ్నేశ్వర వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కనకదుర్గ, పోచమ్మ తల్లి అమ్మవార్లకు శాకంబరి అలంకరణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయం మొత్తం పండ్లు, కూరగాయలు, పూలతో అందంగా అలంకరించబడింది. అమ్మవార్ల దర్శనానికి అందిన భక్తులు పునీతులయ్యామని ఆనందం వ్యక్తం చేశారు. ఉత్సవాల సందర్భంగా ఆలయం వద్ద నడిరోడ్డుపై నుంచే భక్తుల క్యూలు కనిపించాయి. భక్తులు తమ కోరికలు తీర్చుకునేందుకు అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఆపత్య పూజలు, కోటివృక్షార్చనలతో హారతులు సమర్పించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ఆలయం పరిసరాలను భక్తి సంద్రంలా మార్చారు. ఆలయ ప్రాంగణం మొత్తం శాకంబరి అలంకరణలతో సరిహద్దుల్లేని శోభను సంతరించుకుంది. మహిళలు ప్రత్యేకంగా అమ్మవారికి తమ ఇంట్లో పండిన కూరగాయలు, పండ్లను సమర్పించడం విశేషం. నాగుల పంచమి కోసం ప్రత్యేక కార్యక్రమాలు
నిర్వహిస్తున్నామని తెలిపారు, ఈ నెల 29న శ్రావణ మాస నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం చండీ హోమం నిర్వహించనున్నారు. అనంతరం లక్ష పుష్పాలతో అమ్మవార్లకు పుష్పాలంకరణ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్టు వెల్లడించారు. భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై, అమ్మవారి అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని తెలిపారు. 'అమ్మవారి అనుగ్రహంతో సమృద్ధి సాధించండి' నిర్వాహకులుఅలాగే విగ్నేశ్వర వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, "శాకంబరి ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఈ ఆలయంలో ఘనంగా జరుగుతాయి. భక్తులు సకుటుంబంగా వచ్చి అమ్మవారి దర్శనం తీసుకుని



అనుగ్రహం పొందాలి. వచ్చే 29న నాగుల పంచమి పూజలు, లక్ష పుష్పాలంకరణ, అన్నదానం జరుగుతుంది. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం" అన్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ, "మాకు ప్రతి సంవత్సరం శాకంబరి ఉత్సవాలు చాలా ముఖ్యమైనవి. అమ్మవారికి పండ్లు, కూరగాయలు సమర్పించడం వల్ల కుటుంబానికి శ్రేయస్సు వస్తుందని మా పెద్దలు చెప్పేవారు. అలాగే నాగుల పంచమి రోజున చండీ హోమం, లక్ష పుష్పాలంకరణలో పాల్గొంటే దోషాలు తొలగి ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా శాంతి చేకూరుతుందని విశ్వసిస్తున్నాం" అని తెలిపారు.

# పీబీ కాలనీలో అంరంగ వైభవంగా బోనాలు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని పీబీ కాలనీలోని నల్ల పోచమ్మ దేవాలయంలో ఆదివారం బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ మోర్చా మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం కన్వి నర్ జై శ్రీ రాంకిరణ్ కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.అమ్మ వారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..నల్ల పోచమ్మ దయ ప్రజల అందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వప్న, శివలక్ష్మి, శశిరేఖ, జ్యోతి, లావణ్య, రాజ్ పాల్ సుభాష్ సురేష్ శివకుమార్, తిలక్,కార్తీక్ కీర్తన,అపర్ణ,ఐశ్వర్య,ప్రవళిక అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# తెలంగాణలో బోనాల పండుగకు ఎంతో ప్రత్యేకత : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణలో బోనాల పండుగకు ఎంతో ప్రత్యేకత ఉందని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీ త శేఖర్ యాదవ్ అన్నారు. బోనాల ఉత్స వాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాన్ని చాటి చెబుతుందన్నారు. ఆదివారం బోనాల పండుగ సందర్భంగా ఆమె పలు అమ్మవారి ఆలయాలను దర్శించుకున్నారు. పాత మల్కాజిగిరిలోని ఉజ్జయిని మహం కాళి ఆలయం, నేరేడ్ మెట్ మూడుగుళ్లు ఆల యం, మౌలాలి డివిజన్ లోని గాంధీనగర్, చందాబాగ్, సుధానగర్, పీబీ కాలనీలలో ని అమ్మవారి ఆలయాలలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కార్పొరేటర్ దంపతులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు, మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలకు, కార్పొ రేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ బోనా ల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్, జిల్లా ఉప కోశాధికారి జీడి.బాలచందర్ గౌడ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.







చిత్రపురి కాలనీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ వల్లభనేని ఆధ్వర్యం లో చిత్రపురి కాలనీలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన హరి హర వీరమల్లు హీరోయిన్ నిధి అగర్వాల్. ఈ సందర్భంగా హీరోహిన్ కి సన్మానం చేసిన చిత్రపురి కౌన్సిలర్ వల్లభనేని హైమాంజిలీ అనిల్ కుమార్. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్



చిత్రపురి కాలనీలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అధ్యక్షులు వల్లభనేని హైమాంజలి అనిల్ కుమార్ దంపతులు అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగినది. చిత్రపురి కష్టాలు తొలగి, అందరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థన చేశారు.మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

## బోనాలు...!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఉప్పుర్ గూడా బీజేపీ యువ నాయకుడు ప్రమోద్ ముది రాజ్ కుటుంబ సభ్యులతో కలిసి మహంకాళి అమ్మవారి ఆలయానికి బోనం సమర్పిం చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రాంతంలో శాంతి సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. భక్తులతో ఆలయం పుణ్యక్షేత్రంలా మారింది.



పూజలు... ఉత్తరాది మఠం లో ఈ రోజు జగద్గురు మధ్వాచార్య సత్యాత్మ తీర్థ స్వాముల వారు చాతుర్మాస దీక్ష తీసుకున్నారు. మొదట సీతా రాముల కు పూజ లు చేశారు ఆ తర్వాత స్వామి వారు దీక్ష తీసుకున్నారు. ఈ దీక్ష 52 రోజుల పాటు కొన సాగ నున్నది. ఈ గొప్ప కార్యక్రమానికి బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు, జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి విచ్చేసి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. మఠాధిపతి శ్రీ జయ తీర్థ ఆచార్యులు, శ్రీ అమిత్ ఆచార్య, శ్రీ భారతీ రమణ ,మొదలగు వారు ఈ కార్యక్రమమ్ నిర్వహించారు ముషీరాబాద్ మేజర్ న్యూస్ :



స్వేచ్ఛ యాదిలో. ..!! స్వేచ్ఛ జర్నలిస్ట్ సం స్మరణ సభ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగింది. ఆమె రాసిన 1. పాలపుంత 2.మట్టి పూల గాలి – 2 పుస్తకాల ఆవిష్కరణ సభ నిర్వహించారు.ప్రెస్ అకాడమీ పూర్వ ఛైర్మెన్ అల్లం నారాయణ సభకు అధ్యక్షత వహించారు.చెరుకు సుధాకర్ కుప్పిలి పద్మ సజయ్య గోగు శ్యామల విజయ భండారు వినోదిని ఎకే ప్రభాకర్ జూపాక సుభద్ర అరణ్య శ్రీదేవి శంకరన్న నరసయ్య సంధ్య ప్రసాద మూర్తి..తదితరులు ప్రసంగించారు. స్వేచ్ఛ కవిత్వం జీవితం వ్యక్తిత్వం పై వక్తలు ప్రసంగించారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్



సమావేశం.!! పద్మశాలి న్యాయవాదుల సంఘం సమావేశం యాదగిరిగుట్ట పద్మశాలి అన్నసత్రం లో జరిగింది.చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు చిక్కా దేవదాసు భూరం శంకర్ నామాల అశోక్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.బాబూరావురంగయ్య చంద్ర ఋషి కత్తుల సుదర్శన్ పాల్గొన్నారు. ఈ మేరకు దేవదాసు ఓ ప్రకటనలో తెలిపారు. : ముషీరాబాద్ మేజర్ న్యూస్

# వనస్థలిపురంలో బోనమెత్తిన సీతక్క

## కనకదుర్గ ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం ప్రశాంత్‌నగర్ కాలనీ లో నెలకొన్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయంలో ఆదివారం నిర్వహించిన ఆషాడమాసం శ్రీ కొండ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో రాష్ట పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పాల్గొని బోనం ఎత్తారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధు సూదన్‌రెడ్డి ఆహ్వానం మేరకు మంత్రి సీతక్క అమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ కొండ పోచమ్మ అమ్మ వారికి బోనం సమర్పించారు. అనంతరం చిలుక మధుసూదన్‌రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విందుకు హాజరై వారి కుటుంబ సభ్యలతో బోజనం చేశారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్‌రెడ్డి కుటుంబ సభ్యులు మంత్రి సీతక్కను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎవిఎన్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, దేవాలయం చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి, ప్రధాన కార్యదర్శి పిన్నింటి పద్మారెడ్డి, కోశాధికారి కొండ విరేశలింగం, గౌరవ అధ్యక్షులు యంగదర్‌రెడ్డి, కన్వీనర్ రామస్వామిరెడ్డి, వైస్ చైర్మన్ విజయ్‌అగర్వాల్, వైస్ చైర్మన్ బాదం జగదీశ్వర్, కాలనీ అధ్యక్షుడు బాలాజీనాద్, కరుణాకర్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో ఘనంగా బోనాల వేడుకలు

## బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో ఆదివారం బోనాల వేడుకలు వైభవంగా జరిగాయి. మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలకు హాజరై పోతురాజుల విన్యాసాల మధ్య బోనాలు ఊరేగింపుగా తీసుకు వెళ్ళు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తార నగర్ లో గల శ్రీ తుల్జా భవాని అమ్మవారి దేవాలయంలో, మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఇజ్జత్ నగర్, సాయి నగర్,కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ లో గల శ్రీ రేణుక ఎల్లమ్మ, తల్లి పోచమ్మ అమ్మవారి దేవాలయంలో,చందానగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ లో గల శ్రీ మహా శక్తి లలిత పోచమ్మ దేవాలయంలో, హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని గంగారాంలో గల శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో తెల్లవారుజాము నుంచి భక్తులు బారులు తీరారు. అమ్మవారికి ఇష్టమైన గారెలు, అప్పాలు నైవేద్యంగా సమర్పించి,బోనాలు సంపర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ బోనాల ఉత్సవాలలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని వేడుకున్నానన్నారు. ఈ వేడుకలలో స్థానిక కాలనీ వాసులు,కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణా సంస్కృతికి ప్రతీకగా బోనాలు -చిలకలగూడా కట్టమైసమ్మను దర్శించుకున్న పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: విశిష్టమైన తెలంగాణ సంస్కృతికి బోనాలు వేడుకలు ప్రతీకలుగా నిలుస్తాయని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. చిలకలగూడాలోని చారిత్రాత్మక కట్ట మైసమ్మ దేవాలయంలో ఆదివారం బోనాలు వేడుకల్లో పద్మారావు గౌడ్ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం నిర్వాహకులు సంప్రదాయబద్ధంగా ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలోనే బోనాలు వేడుకలకు ప్రాముఖ్యత పెరిగిందని ఆయన తెలిపారు. ప్రతీ ఏటా బోనాలు వేడుకల సందర్భంగా ఆలయాల నిర్వాహకులకు ప్రభుత్వ పరంగా నిధులను అందించే పద్ధతిని కూడా తామే ప్రవేశపెట్టామని తెలిపారు. ప్రస్తుత సంవత్సరం సికింద్రాబాద్ పరిధిలోని దాదాపు 210 దేవాలయాలకు రూ.1.12 కోట్ల మేరకు నిధులను అందించాలమని తెలిపారు. ప్రస్తుత సంవత్సరం ఆలయానికి రూ.11 లక్షల మేరకు నిధులను అందించామని తెలిపారు. ప్రజలందరూ ఆనందంగా బోనాలు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించి, శుభాకాంక్షలు తెలిపారు. పద్మారావు గౌడ్‌తో పాటు ఆలయం కార్యనిర్వహణాధికారి మహేందర్ గౌడ్, ఉత్సవ కమిటీ చైర్మన్ గుంటి కృష్ణ, కార్పొరేటర్ లు సామల హేమ, కంది శైలజ, బీఆర్ఎస్ యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, కంది నారాయణ, సమన్వయకర్త రాజ సుందర్ తదితరులు పాల్గొన్నారు. ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం జలమండలి అధికారులు ఏర్పాటు చేసిన మంచి నీటి ప్యాకెట్టు ఉచిత పంపిణీ శిబిరాన్ని పద్మారావు గౌడ్ ప్రారంభించారు. బోనాలు సందర్భంగా అధికారులు జరిపిన ఏర్పాట్లను పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. కట్ట మైసమ్మ దేవాలయం వద్ద భక్తులతో పద్మారావు గౌడ్ ముచ్చటించారు. బోనంతో వచ్చిన భక్తులు ఎక్కువ సేపు క్యూ లైన్‌లలో నిలవకుండా అధికారులు సహకరించాలని ఆదేశించారు.

# అమ్మవారి ఆశీస్సులు మల్కాజిగిరి ప్రజలు అందరిపై ఉండాలి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అమ్మ వారి ఆశీస్సులు మల్కాజిగిరి నియోజకవర్గంలోనిప్రజలు అందరిపై ఉండాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు.ఆషాడమాసం బోనాల పండుగ సందర్భంగా ఆదివారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు డివిజ న్ లలో గల అమ్మవారి ఆలయాలను ఎమ్మె ల్యే, బీఆర్ఎస్ కార్పొరేటర్, మాజీ కార్పొరేట ర్, నాయకులతో కలిసి అమ్మవారి ఆలయా లను దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పాత మల్కాజిగిరిలోని ఉజ్జ యిని మహంకాళి దేవాలయం,బాలసరస్వ తి నగర్ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం, గౌతం నగర్ డివిజన్ ఐఎన్ నగర్ లోని శ్రీ కట్ట మైస మ్మ దేవాలయం, మౌలాలిలోని పీబీనగర్, మహాత్మాగాంధీనగర్ శ్రీ మహంకాళి దేవాల యం, చందాబాగ్ శ్రీ ఎర్ర పోచమ్మ నల్ల పోచ మ్మ దేవాలయం, నేరేడ్ మెట్ డివిజన్ లోని అంతయ్య కాలనీలోని శ్రీ మహంకాళి అమ్మ వారి దేవాలయం, శ్రీ నల్ల పోచమ్మ, మహం కాళమ్మ, ముత్యాలమ్మ , మూడు గుడ్లు, ఓల్డ్ నేరేడ్ మెట్ శ్రీ మహంకాళి అమ్మవారి దేవా లయం, వినాయక్ నగర్ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయాలను ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అమ్మవారి పూజకు హాజరైన ఆయనను ఆలయ కమిటీ నాయకులు పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లా డుతూ..ప్రతి ఒక్కరికి బోనాల పండుగ శుభా కాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజల అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలంతా ఆయు రారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో, సుఖసంతో షాలతో ఉండాలని అమ్మవారిని తాను కోరు కున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఆషాడ, శ్రావణ మాసాల్లో బోనాల పండుగను తెలంగాణ ప్రజలు ఎంతో భక్తితో ఘనంగా జరుపుకుం టారన్నారు. మన సంస్కృతి, సంప్రదాయా లకు బోనాల పండుగ ఒక ప్రతీక అన్నారు. బోనాల పండుగను ప్రశాంతత వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు. అమ్మ వారి ఆశీస్సులతో మల్కాజిగిరి నియోజక వర్గంలోని అన్ని డివిజన్ లను అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ఈ కార్య క్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు మేకల రాముయా దవ్, జెఏసి వెంకన్న, భాగ్యానంద్, ఉస్మాన్, ఖలీల్, జీకే హనుమంతరావు, చిన్నయాదవ్, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివగౌడ్, శ్రీనివాస్ గౌడ్,హేమంత్ పటేల్, వంశీ ముది రాజ్, తులసి సురేష్, మల్లేష్ యాదవ్, సిద్ధి రాములు, సతీష్, నరసింహ, మర్రి శ్రీను, బాల కృష్ణ, నరేష్,రాజశేఖర్ రెడ్డి,సాయిగౌడ్, సుమ న్ గౌడ్, సుశాంత్, వాసు, జావేద్, ఆలయ కమిటీల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# ఘనంగా శాంతా వసంతా ట్రస్టు పురస్కారాల ప్రదానం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రాథమిక దశ వరకైనా మాతృభాషలో విద్యాభ్యాసం చేసిన వారే సృజనాత్మకతను, సంస్కారాన్ని, అన్ని విషయాల్లో రాణించే నైపుణ్యాన్ని అలవర్చుకుంటారని మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు అన్నారు. ప్రాథమిక దశ వరకు విద్యాభ్యాసం మాతృభాషలో జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. బొగ్గులకుంట లోని తెలంగాణ సారస్వత పరిషత్తులోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఆదివారం జరిగిన శాంతా వసంత ట్రస్టు పురస్కార ప్రదానోత్సవంలో విద్యాసాగర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భాషాసాహిత్యాలు, సంగీతం మొదలైన రంగాల్లో విశేషమైన కృషి చేసిన వారిని సముచితంగా గౌరవించడంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు ఇతోధికంగా చేపడుతున్నందుకు డాక్టర్ వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలోని శాంతావసంతా ట్రస్టును ఆయన అభినందించారు. ఈ ఉత్సవంలో కర్ణాటక సంగీత వయోలిన్ విద్వాంసులు పద్మశ్రీ అన్నవరపు రామస్వామికి వసంతా వరప్రసాద్ రెడ్డి సంగీత రత్న పురస్కారాన్ని,డాక్టర్ ఓలేటి పార్వతీశానికి డాక్టర్ వరప్రసాద్ రెడ్డి ఉత్తమ సాహితీవేత్త పురస్కారాన్ని,ఎమ్మెస్కో విజయ్ కుమార్ కు కోడూరు వెంకటరమణారెడ్డి ఉత్తమ సాహితీ సేవా రత్న పురస్కారాన్ని ప్రదానం చేశారు.విద్యాసాగర్ రావు డాక్టర్ వరప్రసాద్ రెడ్డి, ఆచార్య ఎల్లూరి శివారెడ్డి కలిసి పురస్కార గ్రహీతలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు, జ్ఞాపిక,ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు.ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ, వరప్రసాద్ రెడ్డి శాంతా బయోటెక్ ద్వారా మానవాళికి అద్భుతమైన ఔషధాలను అందించారన్నారు.శాంతా వసంతా ట్రస్టు ద్వారా కళా సాంస్కృతిక రంగాలకు అందిస్తున్న సేవ అనితర సాధ్యమని ప్రశంసించారు.డాక్టర్ వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ,ఉత్తమ సమాజ నిర్మాణానికి ఉత్తమ సంస్కారం కలిగిన వ్యక్తులు కావాలని,వ్యక్తులను ఆ విధంగా రూపొందించగలిగే శక్తి సంగీత సాహిత్యాలకు ఉందని అన్నారు.సంగీత సాహిత్యాలకు సేవచేయటం ద్వారా సమాజ సేవ చేసేందుకు కృషి సాగిస్తున్నామని తెలిపారు.పురస్కార గ్రహీతలు పద్మశ్రీ అన్నవరపు రామస్వామి, డాక్టర్ ఓలేటి పార్వతీశం, ఎమ్మెస్కో విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలుపుతూ స్పందన ప్రసంగాలు చేశారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య సభా నిర్వహణ చేశారు. శాంత వసంతా ట్రస్ట్ బోర్డు సభ్యులు ఎంబీఎస్ ప్రసాద్, కార్యదర్శి తొడుపునూరి నవీన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.సభా కార్యక్రమానికి ముందు సంగీత సాహిత్యాల ప్రాధాన్యాన్ని చాటే ప్రత్యేక గీతాల ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది.

### ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,

# "బ్రెయిన్ స్ట్రోక్ - టైమ్ టు యాక్ట్" పక్షవాత అవగాహన కార్యక్రమం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం మన భారతదేశంలో ప్రతి నలుగురిలో ఒకరికి పక్షవాతం రావటమే కాకుండా 25 శాతం మంది 40 సంవత్సరాలు లోపు వారే ఉండటం గమనార్హం అని ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా. విజయ తెలిపారు. ఆదివారం హైదరాబాద్ లోని తాజ్ వివంత హోటల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో, ఆమె తెలిపారు.ప్రతి 20 సెకన్లకు ఒకరికి పక్షవాతం వస్తున్నది. ప్రతి సంవత్సరం 18 లక్షల మంది పక్షవాత బారిన పడుతున్నారు. పక్షవాతానికి ఎక్కువ మందిలో వైద్యం లేదు అని అపోహ ఉన్నది, దానికి విరుద్ధంగా ఇప్పుడు చాలా ఎవిడెన్స్ బేస్డ్ చికిత్స విధానాలు అందుబాటులోకి వచ్చాయి. 1 శాతం మందే ఈ చికిత్సలను అంది పుచ్చుకో కలుగుతున్నారు. ఈ పరిస్థిని మెరుగు పరచటానికి ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్, అసోసియేషన్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియ - హైదరాబాద్ ఛాప్టర్ సొసైటీ ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా కలిసి సంయుక్తంగా "బ్రెయిన్ స్ట్రోక్ %-%టైమ్ టు యాక్ట్" అనేఅవగాహన కార్యక్రమాన్ని బ్రెయిన్ స్ట్రోక్ – టైమ్ టు యాక్ట్" కాంపెయిన్ లో భాగంగా, వర్క్ షాప్లు ప్రజా అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని డా. సలీల్ ఉప్పల్ ట్రెజరర్ చెప్పారు.పక్షవాత లక్షణాల ను ముందుగానే గుర్తించి, సకాలంలో చర్యలు తీసుకోవడానికి ప్రోత్సహిస్తోంది. ఇది ప్రాణాలను రక్షించడంలో భారత్ లో పెరుగుతున్న పక్షవాత భారాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది."ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ న్యూరోలాజిస్ట్ లు, ఎమర్జెన్సీ ఫిజిషియన్లు ఫాకల్టీ గా పాల్గొన్నారు. డా.పి.విజయ డా. అరవింద్ శర్మ, డా. సలీల్ ఉప్పల్, డా. సుభాష్ కౌల్,డా.ఆర్.ఎన్. కోమల్ కుమార్, డా. హరి రాధకృష్ణ, డా. అమిత్ సరాఫ్,డా.సౌజన్య పాటిబండ్ల,డా. సంధ్యా మనోరంజ్, డా. ఎస్. విజయ్ మోహన్,డా.చైతన్య కోడూరి వారి సాయంతో జరిగిన శిక్షణాకార్యక్రమం లో స్ట్రోక్ చికిత్స, స్క్రీనింగ్, ఇమేజింగ్, మెకానికల్ థ్రాంబెక్టమీ, థ్రాంబోలైసిస్, హైపర్ టెన్షన్ చికిత్స, స్ట్రోక్ యూనిట్ నిర్వహణ వంటి అంశాలపై ప్రబోధనలు నిర్వహించారు.ఐఎస్ఐ అధ్యక్షురాలు డా. పి. విజయ మాట్లాడుతూ,"బ్రెయిన్ స్ట్రోక్ (పక్షవాతం)ఎప్పుడైనా,ఎవరికైనా సంభవించవ చ్చు . వయస్సు, విద్యా స్థాయి లేదా ఆర్థిక స్థితి సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి. స్ట్రోక్ జరిగిన ప్రతి నిమిషం 20 లక్షల బ్రెయిన్ సెల్స్ (న్యూరాన్లు) చనిపోతాయి. పక్షవాతంలో రెండు రకాలున్నా, అధికంగా కనిపించే ఇస్కెమిక్ స్ట్రోక్. థ్రోంబోసిస్ అనే క్లాట్ బస్టింగ్ ఇంజెక్షన్తో చికిత్స చేయవచ్చు. కానీ మనదేశంలో కేవలం 1% అర్హులైన రోగులకు మాత్రమే ఈ చికిత్స అందుతోంది. దీని ప్రధాన కారణం – పక్షవాత లక్షణాలను గుర్తించడంలో ఆలస్యం, గోల్డెన్ అవర్ (4.5 గంటల్లో) లో స్ట్రోక్ రెడీ ఆసుపత్రికి రోగిని తీసుకువెళ్లకపోవటం. ఈ సైంటిఫిక్ సమావేశం, స్థానిక వైద్యులు, ఎమర్జెన్సీ వైద్యులకు స్ట్రోక్ను ఎలా గుర్తించాలి,ఎలా సమయానికి థ్రోంబోలిసిస్ ఇవ్వాలి అనే విషయాల పై అవగాహన కల్పించడమే లక్ష్యం.మధ్యాహ్నం నిర్వహించిన ప్రజల అవగాహన కార్యక్రమంలో అంటే గోల్డెన్ అవర్లో స్ట్రోక్ రెడీ ఆసుపత్రికి చేరుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ఐ ఎస్ ఐ మాజీ అధ్యక్షుడు డా. సుభాష్ కౌల్ పక్షవాతాలలో అత్యంత తీవ్రమైనది అయిన ఇంట్రాసెరెబ్రల్ హేమరేజ్ బ్రెయిన్లో రక్తస్రావం జరిగే పరిస్థితి గురించి వివరించారు. 18 ఏళ్లు దాటిన ప్రతీ ఒక్కరూ సంవత్సరానికి ఒక్కసారైనా బీపీ చెక్ చేయించుకోవాలి. బీపీ 140/90 కంటే ఎక్కువగా ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలి. ఇలా చేస్తే 50% బ్రెయిన్ స్ట్రోక్లను నివారించవచ్చు. కార్యక్రమంలో నిపుణులు స్ట్రోక్ కోడ్స్ క్లినికల్ అసెస్మెంట్, ఇమేజింగ్, థ్రోంబోలిసిస్, లార్జ్ వెసెల్ స్ట్రోక్ మరియు మెకానికల్ థ్రోంబెక్టమీ, అలాగే ఐ సి ఎచ్ నిర్వహణ వంటి అంశాలపై చర్చించారు.నిపుణుల బృందం సందేశం:పక్షవాతంను వైద్య అత్యవసర పరిస్థితిగా గుర్తించాలి. బిఈఎఫ్ఎఎస్టి పద్ధతిని పాటించి సమయాన్ని వృధా చేయకుండా ఆసుపత్రికి తీసుకెళ్లాలి. సమయానికి చికిత్స అందితే ప్రాణాలను కాపాడటమే కాకుండా, జీవితాంతం స్ట్రోక్ వల్ల కలిగే వైకల్యాన్ని కూడా నివారించవచ్చు.ప్రతి ఒక్కరూ స్ట్రోక్ సంకేతాలను గుర్తుంచుకోవడానికి సహాయపడటానికి, నిపుణులు ఈ పద్ధతిని ప్రవేశపెట్టారు: బి – బ్యాలెన్స్ కోల్పోవడం,ఈ–కంటి చూపు మార్పులు,ఎఫ్– మూతి వంకర పోవడం,ఎ– చేయి చచ్చు బడి పోవటం 5– మాటలో ముద్దగా రావటం టి– అత్యవసర సేవలకు కాల్ చేయడానికి సమయం






యూసుఫ్ గూడ డివిజన్ నల్లపోచమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాగంటి వజ్రనాథ్. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్



ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట డివిజన్ పరిధిలోని దుర్గాభవాని నగర్ లో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం ఎత్తిన చిన్నారి **కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్....**



శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థాన ప్రాంగణములో వేంచేసి యున్న శ్రీ పోచమ్మ ఆలయములో బోనాల జాతర ఉత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ సిర్సిల్ల రాజయ్య ను ఆలయ అర్చ కులు, ధర్మకర్తలు కొండ్రా సంతోష్ కుమార్, తోకటి కిరణ్ కుమార్ లు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. **కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్...**



బోనాల పండుగ సందర్భంగా చంపాపేట్ డివిజన్ పరిధిలో పోచమ్మ గడ్డ, చంపపేట్ కుమ్మరి బస్తి ,చంపాపేట్ పోచమ్మ దేవాలయం ,చంపపేట్ దుర్గా భవాని నగర్ ,ఎల్బీనగర్ మాల్ మైసమ్మ దేవాలయాలలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి. **కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్**

## ప్రకృతికి, ప్రజల జీవన విధానానికి ప్రతీకగా నిలిచిన బోనాల జాతర : మహ్మద్ రఫీ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : దశాబ్దాల చరిత్ర కలిగిన బోనాల జాతర తెలంగాణ సంస్కృతిలోనే ఓ భాగమైందని, ప్రకృతికి, ప్రజల జీవన విధానానికి ప్రతీకగా నిలిచిందని మహ్మద్ రఫీ అన్నారు. ఆదివారం బోనాల పండుగా సందర్బంగా చింతల్ డివిజన్ లో గల దుర్గయ్య నగర్, దోబీగాట్, భగత్ సింగ్ నగర్, ఎన్ ఎల్ బి నగర్, పద్మశాలి బస్తీ, శ్రీనివాస్ నగర్, వివేకానంద్ నగర్, వల్లభాయ్ పటేల్ నగర్ లలో మహ్మద్ రఫీ డివిజన్ నాయకులతో కలిసి అమ్మవారి ఆలయాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డలు ఎక్కించే బోనాలు అమ్మవారి సోదరులుగా భావించే పోతురాజులు చేసే విన్యాసాలు.. శివసత్తుల నృత్యాలు ఏనుగు అంబారీలు, తొట్టెల ఊరేగింపులు ఫలహార బళ్ల ప్రదర్శనలు ఇలా ఒకటేమిటి ఈ నెల రోజుల పాటు తీరొక్క వేడుకలేనని అన్నారు. గ్రామ దేవతల ఆలయాల్లో వివిధ రకాల పూజలు, అర్చనలు జరుగుతూ నెలంతా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తూ ఉంటుందని అన్నారు.

## వనస్థలిపురం మహంకాళీ ఆలయంలో వైభవంగా బోనాల ఉత్సవం

విశేషంగా హాజరైన భక్తులు, ప్రముఖులు – అమ్మ వారికి ప్రత్యేక పూజలు

అతిధులను సత్కరించిన చైర్మన్ నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని మహంకాళీ ఆలయం బోనాల ఉత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని అమ్మ వారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. విశేషంగా హాజరైన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ చైర్మన్ నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్ తగిన ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలకు పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. అతిధులకు ఆలయ చైర్మన్ నీళ్ల అంజన్‌కుమార్ శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## నాగారం శిల్పానగర్‌లోగల దేవాలయంలో అమ్మవారికి బోనాలను సమర్పించిన జయ షీలా –రాణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బోనాల పండుగను పురస్కరించుకుని ఆదివారం నాగారం శిల్పానగర్‌లోని అమ్మవారి ఆలయంలో స్థానిక మహిళలు అయిన జయ షీలా,రాణి తదితరులు సామూహికంగా స్వగృహంనుంచి నెత్తిమీద బోనం ఏత్తుకుని,అమ్మవారికి ఎంతో భక్తి,శ్రద్ధలతో సాకా,బోనంను సమర్పించి, తమ మొక్కుబడులను చెల్లించుకుని,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీవారు భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండ పూర్తి ఏర్పాట్లు చేపట్టారు.

## వనస్థలిపురం హుడా కాలనీలో అత్యంత వైభవంగా బోనాల ఉత్సవం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం హుడా కాలనీలో ఆషాడ మాస బోనాల ఉత్సవం అత్యంత వైభవంగా జరిగాయి. ఆదివారం ఉదయం నుంచే పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కాలనీల వాసులు బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్లు, శివ సత్తుల పూనకాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మ వారికి నైవేద్యం సమర్పించారు. ఉత్సవాలను పురస్కరించుకొని పలువురు ప్రజా ప్రతినిదులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుడా కాలనీ అధ్యక్షులు జి. ఆనంద్‌రాజ్, ప్రధాన కార్యదర్శి కె. సతీష్‌కుమార్, ఆలయ కమిటి అధ్యక్షులు ఎం శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎం. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: బోనాల పండుగ సంధర్బంగం ఆదివారం హయత్ నగర్ లో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హయత్నగర్ డివిజన్ లో రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామరెడ్డి, కాంగ్రెస్ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని రవీందర్ గౌడ్, రాఘవేంద్రనగర్ కాలనీ, బీ డీ ఎల్ కాలనీ, ద్వారకామాయి నగర్ కాలనీ లోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు.

## బోనాల జాతర తెలంగాణ సంస్కృతిలోనే ఓ భాగమైంది

కొలను శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బోనాల జాతర తెలంగాణ సంస్కృతిలోనే ఓ భాగమైందని, ప్రకృతికి, ప్రజల జీవన విధానానికి ప్రతీకగా నిలిచిందని కొలను శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం నిజాంపేట్ లోని జర్నలిస్టు కాలనీలో శ్రీ చర్ల ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద జరిగిన బోనాల ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ ధర్మకర్త కొలను శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్, టియుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, అధ్యక్షులు ముక్కర్ల లాలయ్య, ప్రధాన కార్యదర్శి కె.వెంకట్, జగదీష్ గుప్తా, దేవేందర్, నాగరాజు యాదవ్, మారుతి కుమార్, శ్రీశైలం యాదవ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పట్నం తేడా లేకుండా ఆషాఢ మాస బోనాల పండుగ



హయత్ నగర్, మేజర్ న్యూస్:పల్లె పట్నం తేడా లేకుండా ఆషాఢ మాస బోనాల పండుగ షురూ అయ్యిందని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అన్నారు. ఆదివారం ఎల్.బి నగర్ నియజకవర్గంలోని పలు కాలనీలో బోనాల పండుగ సందర్బంగా అమ్మవారి ఆలయాల వద్దకు ఆయన ముఖ్యఅతిగా విచ్చేసి ఆలయాల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ ఆలయాల కమిటీల నిర్వాహకులు, రంగారెడ్డి జిల్లా అర్బన్ మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, బిజెపి నాయకులు జీ.కిరణ్ కుమార్, మొరిశెట్టి సంతోష్ కుమార్, దామోదర్ గౌడ్, నవీన్ షా తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా బోనాల సంబురాలు

– కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ప్రత్యేక పూజలు.. ప్రజలకు బోనాల శుభాకాంక్షలు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ పరిధి బస్తీలలో గల ప్రతీ అమ్మవారి వారి అలయాలలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. రహ్మత్‌నగర్, శ్రీరాంనగర్, కార్మికనగర్, ఎస్పీఆర్‌హిల్స్, ఇంద్రానగర్, రాజీవ్‌గాంధీ నగర్, ఓంనగర్ తదితర బస్తీలలో గల అమ్మవారి ఆలయాలలో జరిగిన బోనాల ఉత్సవాల్లో స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కనబర్చుతున్న శ్రద్ధ గత 10 సంవత్సరాలలో ఎప్పుడు చూడలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులంతా ఎల్లప్పుడు సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించి ఆ దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోవు కాలమంతా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు వెల్లడిస్తు అందరికి బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు బస్తీల అధ్యక్ష్యులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

బిఎన్‌రెడ్డినగర్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅమ్మ వారు ఆశీస్సులతో ప్రలంతా సుఖ శాంతులతో ఉండాలని బిన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న ఆకాంక్షించారు. ఆదివారం ఆషాడ మాస బోనాల ఉత్సవాలలో భాగంగా బిఎన్‌రెడ్డినగర్, వనస్థలిపురం ప్రాంతాలలోని పలు కాలనీలో జరిగిన బోనాల ఉత్సవాలలో ఆమె పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ నిర్వాహకులు లక్ష్మీప్రసన్నను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# ఘనంగా ధూల్‌పేట్ మహంకాళి అమ్మవారి గుడి శతాబ్దోత్సవం





హైదరాబాద్, 20 జూలై 2025: ధూల్‌పేట్ మహంకాళి అమ్మవారి గుడి తన 100 సంవత్సరాల శుభ ప్రయాణాన్ని పురస్కరించుకుని బోనాల పండుగను అట్టహాసంగా జరుపుకుంది. ఈ వేడుకకు వేలాది మంది భక్తులు, కుటుంబ సభ్యులు మరియు స్థానికులు హాజరై, ఆధ్యాత్మికంగా నిండిన అనుభూతిని పంచుకున్నారు.బోనాలు వేడుకలకు తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ %ం% కర్మాగారాలు, గనులు %ం% భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి గౌరవనీయులైన శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి ధూల్‌పేట మహంకాళి ఆలయంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆషాడం బోనాలు సందర్భంగా మంత్రి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీమతి కొంపెల్ల మాధవి లత, ట్రస్టీ, లతమ్మ ఫౌండేషన్‌బీ ధూల్‌పేట శ్రీ మహంకాళి ఆలయం చైర్మన్ శ్రీ వెంగళ రవీందర్‌బీ ధూల్‌పేట శ్రీ మహంకాళి ఆలయం వ్యవస్థాపక ట్రస్టీ శ్రీ కంఠం సంజయ్ పటేల్ %ం% కంఠం కుటుంబం ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.శ్రీ కంఠం అంతయ్య పాటేలు గారు కలలో అమ్మవారి దర్శనం పొందిన తర్వాత ఈ గుడిని స్థాపించారు. అప్పటి నుంచి ఈ గుడి ధూల్‌పేట్ ప్రజల భక్తి మరియు సంస్కృతికి ప్రాణ స్వరూపంగా మారింది. ఈ సందర్భంగా కంఠం సంజయ్ పాటేలు గారు, సంస్థాపక ట్రస్టీ, మాట్లాడుతూ, “మన మత సంప్రదాయాన్ని నిలబెట్టుకున్న ఈ గుడి శతాబ్దోత్సవాన్ని మనం ఇంత భక్తితో జరుపుకోవడం ఒక గౌరవమైన విషయం,” అన్నారు.కంఠం అంతయ్య పాటేలు కుటుంబ వంశస్తులు అంతా ఒకచోట చేరి, అమ్మవారికి బోనం సమర్పించి, బ్యాండ్, పోతరాజు, ఘటం సహా సంప్రదాయ ప్రదర్శనలతో ఉత్సవాన్ని మరింత వైభవంగా మార్చారు. ఇది ఒక అపూర్వ కుటుంబ సమ్మేళనం కావడంతో పాటు, అత్యంత ఆధ్యాత్మికమైన అనుభూతిని అందించిందని పాల్గొన్నవారు తెలియజేశారు.ఈ ఉత్సవాలను కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు మరియు భక్తుల కృషితో విజయవంతంగా నిర్వహించారు. సంప్రదాయ ఆరాధనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మరియు ఆత్మీయతతో కూడిన భక్తి ఈ రోజు ప్రత్యేకతగా నిలిచాయి. ఈ శతాబ్దోత్సవం సందర్భంగా భవిష్యత్ తరాలకు ఈ భక్తి సంప్రదాయాన్ని పునరుద్ఘాటించేందుకు మనమందరం కలసి కృషి చేయాలనే సంకల్పం తీసుకోవాలి.

# కసిరెడ్డికి సత్కారం



కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో మహాకవి దాశరథి శత జయంతి సభ జరిగింది. ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి కి దా శ ర ది పురస్కారాన్ని ప్రధానం చేశారు.జస్టిస్ క్రి ష్ణ మోహన్ ఉదయవర్లు డా. కేవీ రమణా చారి కిన్నెర రఘురాం కే.ప్రభాకర్ ఇందిరా గౌరీ శంకర్ అతిధులుగా పాల్గొన్నారు.- ముషీరాబాద్ మేజర్ న్యూస్

# అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు





రవీంద్ర భారతి మేజర్ న్యూస్ 20 : బోనాల పండుగను పలు ప్రాంతాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఉదయాన్నే బోనాలు తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు మహిళలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. ప్రతి ఏటా బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటామని ఉజ్వల సంస్థ అధ్యక్షురాలు తెలిపారు . పతరాజుల ఆట పాటలతో ఆకట్టుకున్నాయి.

# జైళ్లు శిక్షా కేంద్రాలు కాదు శిక్షణ కేంద్రాలు : ప్రొ . ఘంటా చక్రపాణి

## చర్లపల్లి జైలులో ఖైదీలకు మానసిక పరివర్తన కార్యక్రమం



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి:డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, ప్రొఫెసర్ జి.రామ్ రెడ్డి సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జి రామ్ రెడ్డి స్మారకార్థం అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా“చట్టపరమైన హక్కులు, వ్యక్తిత్వ వికాసం” అనే అంశం పై ఆదివారం చర్లపల్లిలోని సెంట్రల్ జైలులో ఓరియంటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రొ. చక్రపాణి మాట్లాడుతూ ఖైదీల్లో గుణాత్మకమైన మార్పు తీసుకు రావాలనే ఉద్దేశ్యం తో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. జైళ్లు అంటే శిక్షించేవి కాదు శిక్షణ ను ఇచ్చే సంస్థలుగా మారాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అందించే కోర్సులను చదివే ఖైదీలకు ఎలాంటి ఫీజు లేకుండా పుస్తకాలు కూడా ఫ్రీ గా అందిస్తామని ప్రకటించారు. యూనివర్సిటీ అనేక ప్రతిష్ఠాత్మకమైన సంస్థలతో కలిసి స్కిల్ కోర్సులు ,మహిళా ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడే కోర్సులు, వృత్తి విద్యా కోర్సులు అందిస్తున్నామని ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. చర్లపల్లి జైలులో లాంగ్వేజ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి. పుష్ప చక్రపాణి మాట్లాడుతూ, చాలా మంది క్షణికావేశంలో చేసిన తప్పులతో ఖైదీలుగా జీవితకాలం శిక్షను అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న ప్రొ. బీనా చింతలపురి “కుటుంబం మరియు మానవ విలువలు” అనే అంశం పై మాట్లాడారు. ఖైదీలు ఎంతసేపు తమ బెయిల్ కోసం ఆలోచిస్తూ ఉంటారని కానీ కుటుంబం ఎలాంటి బాధ పడుతుందో ఆలోచించరని మిలాఖత్ కు వచ్చే కుటుంబ సభ్యులతో ప్రేమగా మాట్లాడాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రొ.మురళీ కర్ణం“అందరికీ సమన్యాయం “అనే అంశంపై ప్రసంగించారు. జైళ్ల విభాగంలో అనేక సంస్కరణలు వచ్చాయని ఖైదీల సంక్షేమం కోసం ,హక్కుల కోసం సుప్రీం కోర్టు నిబంధనలు ఉన్నాయని వాటిని ఖైదీలకు అర్థం అయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. సుమారు 50 శాతం మంది ఖైదీలు బెయిల్ వచ్చినా ధరావత్ కట్టలేక జైళ్లలోనే మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదులు కూడా ఖైదీలకు వారి వారి కుటుంబ సభ్యులకు వారి కేసుకు సంబంధించి పూర్తిగా అవగాహన కల్పించాలి అని సూచించారు. చర్లపల్లి సెంట్రల్ జైలు సూపరెండెంట్ నవాబ్ శివ కుమార్ మాట్లాడుతూ వ్యక్తులు ఆవేశంతో తప్పులు సహజంగా చేస్తుంటారు అని అయితే ఆ తర్వాత పరివర్తన ఏమేరకు వచ్చింది అనేది ముఖ్యం అన్నారు. తమ జైలులో శిక్ష అనుభవిస్తున్న వారిని ఖైదీలుగా కాకుండా తోటి మానవులుగా చూస్తామని వారిలో పరివర్తన కోసం ప్రయత్నం చేస్తామన్నారు. ప్రొ. జి. రామ్ రెడ్డి సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, డైరెక్టర్ ప్రో. ఇ. సుధారాణి మాట్లాడుతూ, ఈ సదస్సు నిర్వహణ అవసరం, ఆవశ్యకతను వివరించారు. ప్రొ. జి . రాం రెడ్డి మెమోరియల్ ఆక్టివిటీస్ (గ్రామా) ట్రస్ట్ జి .జ్యోతి మాట్లాడుతూ ట్రస్ట్ వివరాలను సేవా కార్యక్రమాలను వివరించారు. తమ సంస్థతో రానున్న రోజుల్లో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమం లో సామాజిక శాస్త్రాల విభాగం డీన్ ప్రొ. వడ్డాణం శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో ఖైదీలు సెంట్రల్ జైలు అధికారులు పాల్గొన్నారు.

# అంబరాన్ని తాకిన బోనాల సంబురాలు

## యూసఫ్ గూడలో నవీన్ యాదవ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న అతిరథ మహారథులు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ప్రాంతం లో బోనాలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జూబ్లీహిల్స్ కంటెస్ట్ ఎంఎల్ఏ నవీన్ యాదవ్ ఏర్పాటు చేసిన వేడుకల్లో వందలాదిగా ప్రజలు హాజరుకాగా వందమంది కి పైగా రాజకీయ సినీ ప్రముఖులు హాజరయ్యారు. యూసుఫ్ గూడ ప్రాంతం అంతా సందడిగా మారింది. ముఖ్యంగా నగర మేయర్ విజయలక్ష్మి, మినిస్టర్ తుమ్మల నాగేశ్వరరావు, మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మినిస్టర్ పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ యాదవ్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, మైనార్టీ కమిషన్ ఫహీం ఖురేషి, జూపల్లి అరుణ్ కుమార్, మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్, సనత్ నగర్ ఇంచార్జ్ కోట నీలిమ, గద్దర్ వెన్నెల తోపాటు సినీ రంగ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులందరికీ ఘన సన్మానం చేశారు. చిన్న శ్రీశైలం యాదవ్ ఏ కార్యక్రమం చేసిన ఏదోక ప్రత్యేకత చోటుచేసుకుంటుంది. తండ్రి అడుగుజాడల్లో నడిచే తనయులుగా నవీన్ యాదవ్, వెంకట్ యాదవ్ కి మంచి పేరు ఉంది. నిత్యం ఏదోక మంచి కార్యక్రమం చెయ్యడం వీల పని అంటూ కార్యక్రమాన్ని తిలకించిన పలువురు పేర్కొన్నారు.



# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాధారెడ్డి, రవిశేఖర్‌రెడ్డి దంపతులు

అల్లాపూర్, మేజర్‌న్యూస్ : బోనాల పండుగ సందర్భంగా పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష డైరెక్టర్ పి.రాధారెడ్డి, డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి దంపతులు వెంగళ్‌రావు నగర్ డివిజన్‌లోని జిటిఎస్ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ ఇవో గుమ్మడిదల సుధాకర్ రాధారెడ్డి, రవిశేఖర్‌రెడ్డి దంపతులకు వేద మంత్రోచ్ఛ రణలతో పూర్ణ కుంబంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందముగా ఉండలని కోరుకున్నామని అన్నారు.



# స్టీల్ అవర్లీ జిమ్‌లో భారతదేశపు మొట్టమొదటి పే-యాజ్-యు-గో ఫిట్‌నెస్ ప్లాట్‌ఫామ్ - కునాల్ గిర్

## స్టీల్ అవర్లీ జిమ్ కేవలం ఫిట్‌నెస్ సౌకర్యం కాదు - ఇది ఫిట్‌నెస్ స్వేచ్ఛ యొక్క కొత్త యుగం



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : శిక్షకుల ద్వారా 100% ఆదాయాలు నిలుపుకోబడతాయి – కమీషన్లు లేదా ఆదాయ భాగస్వామ్యం లేదు. అవర్లీ యాక్సెస్ మోడల్ – మీరు ఉపయోగించే గంటలకు చెల్లించండి. ప్రీమియం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ – తాజా కార్డియో %ఉ% స్ట్రెంగ్త్ పరికరాలు, టర్ఫ్, సౌనా, వాలెట్, లాకర్లు %ఉ% మరిన్ని. సరసమైన వినియోగ వ్యవస్థ – క్లయింట్లు మరియు శిక్షకులు ఇద్దరూ విడివిడిగా స్కాన్ చేస్తారుబీ ప్రతి ఒక్కరూ వారి వినియోగానికి మాత్రమే చెల్లిస్తారు. ఆఫ్-పీక్ డిస్కౌంట్‌లతో సౌకర్యవంతమైన ధర – స్టీల్ యాప్ ద్వారా హ్యాపీ అవర్స్ అందుబాటులో ఉన్నాయి. “ఈ ప్లాట్‌ఫామ్ నేటి ఫిట్‌నెస్-స్పృహ తరాన్ని శక్తివంతం చేయడానికి నిర్మించబడింది” అని కునాల్ గిర్ అన్నారు – ప్రఖ్యాత ఫిట్‌నెస్ కోచ్, స్టీల్ అవర్లీ జిమ్ వ్యవస్థాపకుడు మరియు ఫిట్‌నెస్ వ్యవస్థాపకతలో భారతదేశంలోని ప్రముఖ స్వరాలలో ఒకరు. “మీరు అంకితమైన జిమ్‌కు వెళ్లేవారైనా, మీ క్లయింట్‌లను నిర్మించే వ్యక్తిగత శిక్షకుడైనా లేదా మీ ఫిట్‌నెస్ ప్రయాణాన్ని ప్రారంభించే వారైనా – స్టీల్ మీకు పూర్తి స్వేచ్ఛ, ప్రీమియం యాక్సెస్ మరియు దీర్ఘకాలిక నిబద్ధతలు లేదా దాచిన రుసుములు లేకుండా పూర్తి నియంత్రణను ఇస్తుంది.” ఉపయోగానికి చెల్లించే నిర్మాణంతో, స్టీల్ అవర్లీ జిమ్ వినియోగదారులకు వారి సౌలభ్యం మేరకు ప్రీమియం ఫిట్‌నెస్ సౌకర్యాలను యాక్సెస్ చేయడానికి వీలు కల్పిస్తుంది. అదే సమయంలో, శిక్షకులు ఆదాయ కోతలు లేదా అంతర్గత పోటీ భారం లేకుండా తమ సేవలను స్కేల్ చేసుకోవచ్చు. ఉదాహరణకు, నెలకు ?50,000 వసూలు చేసే శిక్షకుడు 20 గంటలకు ?7,999 మాత్రమే చెల్లిస్తాడు – వారి ఆదాయంలో 84% కంటే ఎక్కువ నిలుపుకుంటాడు. ప్రారంభించడం చాలా సులభం: ఐ ఓ ఎస్ లేదా ఆండ్రాయిడ్ లో స్టీల్ అవర్లీ జిమ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి, గంటలను కొనుగోలు చేయండి మరియు లోపలికి రండి. సభ్యత్వ ఒప్పందాలు లేవు. బాధ్యతలు లేవు.



## శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎం.ఆర్.పి.ఎస్. జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఉప్పుగూడ వినాయక్‌నగర్‌లోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో జరుగుతున్న బోనాల ఉత్సవాలకు ఆదివారం ఎం.ఆర్.పి.ఎస్. జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ విచ్చేసి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వ్యవస్థాపకులు ఏ. శివకుమార్,తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ,కులీకుతుబ్‌షా ప్రభుత్వ పాఠశాల తరపున హరికృష్ణలుకల్సి ప్రత్యేకంగా మందకృష్ణ మాదిగను శాలువాకప్పి ఘనంగా సత్కరించి, బోనాల పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.

## లాల్‌దర్వాజాలోని శ్రీ మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించిన గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్, మేజర్ న్యూస్ః బోనాల పండుగను పురస్కరించుకుని ఆదివారం పాతబస్తీ లాల్ దర్వాజాలోని చారిత్రాత్మకమైన సింహవాహిని మహంకాళి అమ్మవారి దేవాలయంలో, అక్కన్న మాదన్న దేవాలయంలో, మీరాలం మండిలోని అమ్మవారి ఆలయంలో, ఫలక్‌నుమాలోని కాళి మందిర్‌లో,బేళాలోని శ్రీ వ ు ు త్యా ల వ ు్మ దే వా ల య ు ం లో గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ ప్రత్యేకంగా అమ్మవారికి బోనంను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీవారు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టి. రాజాసింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి,ఈసారి జరిగిన బోనాల ఉత్సవాల్లో భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లుకూడా భారీ ఏత్తున నిర్వహించారని ఆయన చెప్పారు.



ఎర్రగడ్డ... బోనాల ఉత్సవాల్లో భాగంగా హేమావతినగర్‌లో గల నల్ల పోచమ్మ అమ్మవారికి విద్యుత్ శాఖ యూనియన్ నేత, సామాజిక సేవ నాయకులు డా.కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్ష్యులు బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నేతలు మోసిన్ ఖురేషి , ఎర్రకృష్ణ కుమార్, రజినీకాంత్, నాయడు తదితరులు పాల్గొన్నారు.



ఎర్రగడ్డ... డివిజన్ పరిధిలోని ఛత్రపతి శివాజినగర్, హేమావతినగర్‌లో జరిగిన బోనాల ఉత్సవాల్లో ఎర్రగడ్డ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష్యులు డి.సంజీవ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బస్తీ నాయకులు సంజీవను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలలో పాల్గొన్న తెలుగు దేశం పార్టీ నాయకులు కట్టా వెంకటేష్ గౌడ్



చందానగర్,మేయర్ న్యూస్ : బోనాల పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు చందానగర్ డివిజన్ పరిధిలోని శాంతి నగర్ అమ్మ వారి ఆలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కట్టా వెంకటేష్ గౌడ్ అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తెలుగు దేశం పార్టీ నాయకులు ఆలయ అర్చక బృందం అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాలతో సత్కరించి ఆశీస్సులు అందజేశారు. అనంతరం మియాపూర్ బస్ బాడీ వద్ద గల శ్రీ కనకదుర్గా కాళీమాతా ఆలయంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు గుండె దయానంద్ ముదిరాజ్ కమిటీ తరపున శాలువాలతో సత్కరించి ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహారాజ్ చే ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి సన్నిధిలో శాలువాలతో సత్కరించి అమ్మ వారి ఆశీర్వచనాలు అర్చక బృందం చే అందించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఎం.ఆర్.కే చౌదరీ మాట్లాడుతూ.. శాంతి నగర్ అమ్మవారి ఆలయ కమిటీ నిర్వాహకులకు,మియాపూర్ శ్రీ కనకదుర్గా కాళీ మాతా ఆలయం నిర్వహణ కమిటీ సభ్యులకు తెలుగు దేశం పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఎం ఆర్ కే చౌదరీ తో పాటు మియాపూర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ కి చెందిన నాయకులు తులసీ చౌదరి, అభిజిత్, రాజేష్, చేబ్రోలు నరేష్, చిన్నా, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ బోనాల వేడుకల్లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్... అమ్మవారికి ప్రత్యేక పూజలు



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల్లో బోనాల పండగ ఓ భాగమని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.

ఆషాఢ బోనాలు ఆదివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్ పేట్ విలేజ్, ముజాఫర్ హైహ్మద్ నగర్, నడిగడ్డ తాండ, టి ఎన్ నగర్ కాలనీలలోని పలు ఆలయాల్లో బోనాలు ఘనంగా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు..కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ..అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడుకున్నారు, అందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉన్నత స్థాయికి ఎదగాలని కాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాలనీల వాసులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నవ భారత సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి భారీ తొట్టెలను సమర్పించిన మధిర సత్యనారాయణ



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః నవ భారత సంఘం ఆధ్వర్యంలో పురానాపూల్‌నుంచి భారీ తొట్టెలను పోతరాజుల విన్యాసాలతో,డప్పు వాయిద్యాలతో పురవీధులగుండా ఇమాంపురాలోని క మ్యూనిటీహాల్‌లో తొట్టెలను ప్రతిష్టించి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ బి. దర్శన్ ప్రత్యేకంగా తొట్టెలకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ప్రత్యేకంగా స్థానిక కార్పొరేటర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు,బస్తీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డిని ఘనంగా సత్కరించిన బి.జె.పి.నేత దేవర వంశీ



అబిడ్స్‌జోన్,మేజర్‌న్యూస్ః బోనాల రండుగను పురస్కరించుకుని ఆదివారం గుడిమల్కాపూర్ డివిజన్ బి.జె.పి. నేత దేవర వంశీ ఆహ్వానం మేరకు ఆర్మూరు ఏమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఆయన నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యేకు దేవర వంశీ ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించి, మెమోంటోను అందజేసి,బోనాల పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.

## బాలాజీనగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



అబిడ్స్‌జిన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ఃగుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్ బాలాజీనగర్‌లో బాలాజీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ వై. అనిల్‌చారీ ఆధ్వర్యంలో ఆలయంలో బోనాల పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులేగా, ఇతర ప్రాంతాలనుంచికూడ భక్తులు తరలివచ్చి,అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు సమర్పించి, తమ మొక్కుబడులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు నర్సింహారెడ్డి,రాజు,శ్రీకాంత్,రంగారెడ్డి,రాము, మహేష్, రుద్రేష్, సంతోష్, చంద్రయ్యతోపాటు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి.. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండే విధంగా కరణించాలని వేడుకున్న ట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఆషాడ బోనాల ఉత్సవాల్లో భాగంగా డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ ఫేజ్ 2 గల పోచమ్మ ఆలమంలో జరిగిన వేడుకల్లో కిషన్ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా ఎన్నో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు బీజేపి ప్రభుత్వం ఆశాకిరణంగా నిలుస్తుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారద్యంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో నేడు దేశ ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారు. వారికి మరికొంత సేవ చేయాలన్న తలంపుతో బీజేపి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొంటు రాష్ట్ర ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ నేతలు లంకాల దీపక్ రెడ్డి, ప్రేం కుమార్, కొత్త వెంకటేష్ ,డివిజన్ నాయకులు లక్కా మహేష్ , రవి యాదవ్, జనార్ధన్ రెడ్డి, చిన్న శ్రీను, సతీష రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి బోనాలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, జి మధుసూదన్ రెడ్డి
- తరలివచ్చిన భక్తజనం
- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేలాది మందికి అన్నదానం







కూకట్ పల్లి మేజర్ న్యూస్: ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని జేఎన్టీయూ రోడ్ లో గల శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో బోనాల పండగ ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షులు సత్తిరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ బోనాల పండుగలో ముత్తయిదువలు పోచమ్మ తల్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా బోనాల పండుగ సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్, జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, కె.పి.హెచ్.బి. కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు లతోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు గంధం యేసు రాజు, శ్యామల రాజు, అరవింద్ రెడ్డి, రాజు, పిడికిటి గోపాల్ చౌదరి, శివ చౌదరి, కొల్లా శంకర్, కాపు సంఘం అధ్యక్షులు భరత్ కుమార్ లు శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేలాది మందికి అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత విభావరి అందరినీ ఆకట్టుకుంది. శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు సత్తిబాబు, కార్యదర్శి వూచా రాంబాబు (బుట్టో), కోశాధికారి నూతి రాంబాబు నాయుడు, ఉపాధ్యక్షులు సీతారాం రెడ్డి, సంయుక్త కార్యదర్శి సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, రాంబాబు, బద్రుడు, కిషోర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## లష్కర్ జిల్లా ఏర్పడిన వెంటనే బంగారు మైసమ్మ అమ్మవారికి బంగారు బోనం సమర్పిస్తామని సాధన సమితి అధ్యక్షులు ఆలయ చైర్మన్ గుర్రం పవన్ గౌడ్ అమ్మవారికి ముడుపులు సమర్పించారు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఆదివారం బోనాల ఉత్సవాల సందర్భంగా పవన్ కుమార్ గౌడ్ అమ్మవారికి వెండి బోనం సమర్పించారు. గత 8 సంవత్సరాల నుండి అమ్మవారికి పవన్ కుమార్ దంపతులు తొలి బోనం సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. తమ ప్రాంతం అభివృద్ధికోసం సంకల్పించిన లష్కర్ జిల్లా అవసరం ఎంతైనా ఉందని, జిల్లా ఏర్పడిన వెంటనే బంగారు బోనం సమర్పిస్తానని పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాలిరెడ్డి, ధనశేఖర్, మహేష్ నాయుడు, ప్రకాష్, శ్రీధర్, శైలందర్ లు పాల్గొన్నారు.



## అమ్మవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, సారంగపాణి, రవిప్రసాద్ గౌడ్.



బోనాలు సందర్భంగా జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ, యూసఫ్ గూడ మాజీ కార్పొరేటర్ జి. మురళి గౌడ్, యూసఫ్ గూడ మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్, వ్యాపారవేత్తలు అజయ్ గౌడ్, వంశీ గౌడ్ కుటుంబ సభ్యులతో వేడుకలు నిర్వహించారు. వెంకటగిరి లో నిర్వహించిన కార్యక్రమం లో పలువురు మహిళలు పాల్గొన్నారు. **జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్**



బోనాల పండుగ పురస్కరించుకుని ఆదివారం మహత్మగాంధీ నగర్ లోని అమ్మవారి ఆలయాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు.పూజా కార్యక్రమానికి హజ రైన ఎమ్మెల్యేను, బీఆర్ఎస్ నాయకులను ఉత్సవ కమిటీ నిర్వాహకులు పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించా రు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు జేపీసీ వెంకన్న, జీకె హన్మంతరావు, భాగ్యానంద్ రావు, ఆదినారాయణ, వంశీ ముదిరాజ్, బైరు అనిల్ కుమార్, ప్రవీణ్ గౌడ్, బాలస్వామి,దుర్గేష్, పాల్గొన్నారు

## బోనాలు ఉత్సవాల్లో పాల్గొన్న కొమరగోని వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్: బోనాల పండుగ సందర్భంగా దివంగత శంకర్ గౌడ్ కుమారుడు కుమారుడు అని వెంకటేష్ గౌడ్ జగద్గిరిగుట్టలో హనుమాన్ నగర్ పోచమ్మ టెంపుల్ రామకృష్ణ నగర్ పోచమ్మ టెంపుల్ రక్షా పుల్లస్ కాలనీ ఎల్లమ్మ గుడి ప్రదర్శించడం జరిగింది టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల భద్రయ్య పిలుపుమేరకు గుడులను సందర్శించడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో రామకృష్ణ నగర్ బస్తీ అధ్యక్షులు కే మధుగారు సెక్రెటరీ రాజు, వెంకటయ్య, వాసు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారి పూజలో గోవర్ధన్, రాజు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండిలోని బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న స్థానిక భక్తులు (అడ్వకేట్) గోవర్ధన్, రాజు.

## అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సారంగపాణి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బోనాల పండుగ సందర్భంగా చిలకలగూడా కట్టమైసమ్మ అమ్మవారును దర్శించుకున్న బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి.

# ఘనంగా ఆషాఢమాస బోనాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆషాడ మాస బోనాలు పురస్కరించుకుని ఆదివారం పాత మల్కాజిగిరిలో సంఘ సేవకుడు శోభన్ బాబు ముదిరాజ్ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రత్యేక పూజలు అనంతరం పురవీధుల్లో అమ్మవారి ఫలహార బండి ఊరే గింపు కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే విధంగా డప్పుల చప్పుడు, పోతురాజుల విన్యాసాలు మధ్య ఊరేగింపు జరిగింది. స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కట్టమైసమ్మ తల్లికి బోనం





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయన్ని చాటే ప్రముఖ హిందూ పండుగ బోనాల పండుగ కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ సఫ్దార్‌నగర్ ఈ బ్లాక్‌లో శ్రీకట్టమైసమ్మతల్లి దేవాలయంలో బోనాల పండుగ ఘనంగా జరిగాయి. మహిళలు సాంప్రదాయ బద్దంగా అలంకరించిన బోనాలతో అమ్మవారిని దర్శించుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

## అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకుడు నాగులూరి సాయిబాబా



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బోనాల పండుగ సందర్భంగా సికింద్రాబాద్ పరిధిలోని పలు డివిజన్లలో అమ్మవారి దేవాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రముఖ పారిశ్రామికవేత్త సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగులూరి సాయిబాబా.

## తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సిపిఐదే

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య




తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 20) : అసమానతలు లేని సమాజం కోసం పుట్టినదే ఎర్రజెండా అని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు.ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి, బ్రాహ్మణ పల్లి చౌరస్తాలోని అరుణ కన్వేన్షన్ హాల్ లో కాటంరాజు గౌడ్ అధ్యక్షతన సిపిఐ మున్సిపాలిటీ రెండో మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ దేశంలో ఆర్థిక అసమానతలు రోజు రోజుకు తీవ్రమైతున్నాయని, ఆర్థిక అసమానతలతో సామాజిక అభివృద్ధి కుంటుపడుతుందన్నారు.1925లో ఏర్పడ్డ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) తెలంగాణలో నిజాం నవాబుకి వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా పది లక్షల ఎకరాలను భూమిలేని నిరుపేదలకు పంచిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నేటికీ అమలు కాలేదని అన్నారు. దేశంలో బిజెపి పార్టీ మత విద్వేషాలతో ప్రజల మధ్యన చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు.తద్వారా ప్రజల ఐక్యతను దెబ్బతీసి మోడీ ప్రభుత్వం అధికారాన్ని నిలబెట్టుకోవాలని ప్రయత్నం చేస్తుందని అన్నారు.అనంతరం సిపిఐ స్టేట్ కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు మాట్లాడుతూ అమెరికాలో ట్రంప్ గెలిచిన తర్వాత ప్రపంచ దేశాల మధ్యన చిచ్చు పెడుతున్నారని అన్నారు. అధిక పన్నుల పేరుతో ప్రపంచ దేశాలను దోచుకునే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు.సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పైన ఎర్ర జెండా నిరంతరం పోరాడుతుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ కృషి చేస్తుందన్నారు.అనంతరం మున్సిపాలిటీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మున్సిపాలిటీ నూతన కార్యదర్శి గా అనంతుల కాటంరాజ్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, కావలి నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యురాలు నీలమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.శివకుమార్ గౌడ్, అనురాధ, విజయ, శివ ప్రసాద్,బాలయ్య, మూలుగు నరసింహ, రాజు నాయక్, బొబ్బూరి కృష్ణయ్య, శివ ప్రసాద్, నాగేశ్వర్, దేవా నాయక్, శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

### టీయూఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 20) :తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో మభ్యపెడుతూ కాలయాపన చేస్తుందని టీయూఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులు అలుపెరుగని పోరాటం చేశారన్నారు.తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంట్టుందని చెప్పి కాలం గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడ నెరవేర్చిన పాపాన పోలేదాన్నారు.ఈ నెల 22న గన్ పార్క్ లో జరిగే చలో గన్ పార్క్ కార్యక్రమానికి జిల్లాలోని ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరై ఉద్యమకారుల హామీలను నెరవేర్చుకునే విధంగా పోరాడాలని, చలో గన్ పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



బోనాలు సందర్భంగా యూసుఫ్ గూడ డివిజన్ వెంకటగిరి నల్లపోచమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన జూబ్లీహిల్స్ మాజీ ఎంఎల్ఏ విష్ణు వర్ధన్ రెడ్డి, సురేంద్ర యాదవ్,రాజు యాదవ్, శ్రీశైలం యాదవ్ తదితరులు. **మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్**



బోనాల పండుగ సందర్భంగా మల్కాజిగిరికి చెందిన ప్రముఖ సంఘసేవకుడు మండలి రాధాకృష్ణాయాదవ్ ఓల్డ్ మల్కాజిగిరిలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో అమ్మ వారిని దర్శించుకొని ఆశీస్సులు తీసుకున్నా రు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించా రు. ఆయనతో పాటు నాయకులు జీడి బాల చందర్ గౌడ్, గుడిదెన మహేందర్ గౌడ్ ఉన్నారు–
**మల్కాజిగిరి, మేజర్ న్యూస్:**



బోనాల పండుగ సందర్భంగా మౌలాలి డివిజన్ పరిధిలోని ఎస్ పీ నగర్, చందాబాగ్, గాంధీ నగర్ లలోని అమ్మవారి ఆలయాలను బీఆర్ఎస్ నాయకులు దర్శించుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు భాగ్యానంద్ రావు, ఆదినారాయణ, బుద్ధి నర్సింగ్ రావు, దుర్గేష్, రాందాసు రాజు, మధన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు
**–మల్కాజిగిరి, మేజర్ న్యూస్**



బోనాల పండుగ సందర్భంగా మౌలాలి డివిజన్ పరిధిలోని ఎస్ పీ నగర్ లోని అమ్మవారి ఆలయాన్ని ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ దర్శించుకు న్నారు. ఈ పూజా కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు భాగ్యానంద్ రావు, వంశీ ముదిరాజ్, దుర్గేష్, రాందాసు రాజు, మధన్ మూర్తి ఉన్నారు.
**–మల్కాజిగిరి, మేజర్ న్యూస్**

# ఆఫీసర్స్ కాలనీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో బోనాల ఉత్సవాలు ఆలయ కమిటి చైర్మన్ గంగం ప్రేమ్‌నాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బోనాల పండుగ సందర్భంగా ఆఫీసర్స్ కాలనీ వాసులు పరిసర ప్రాంతాల భక్తులు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల పండుగను పురస్కరించుకొని రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి అమ్మ వారి దీవెనలు పొంది కాలనీ వాసులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, వనస్థలిపురం మాజీ కార్పోరేటర్ జిట్టా రాజవేఖర్‌రెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్, బారాస పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, మిట్టకంటి సత్తిరెడ్డి, ఉత్సవాలలో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశబూరు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ గంగం ప్రేమ్‌నాద్ అతిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రే ణుక ఎల్లమ్మ దేవాలయం చైర్మన్ గంగం ప్రేమ్‌నాద్, అధ్యక్షులు బెజవాడ వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ హెచ్. బాలాజీ, వైస్ ప్రసిడెంట్ రాజశేఖర్, ట్రెజరర్ మోహన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు రాంచందర్ నాయుడు, రామ్మోహన్, శ్యామ్ లాల్, కాలనీ సభ్యులు ఎన్.ఎన్.వి శ్రీనివాస్, మహేష్‌గుప్తా, పవిత్ర, రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ గ్రామంలో ఘనంగా అమ్మవారి బోనాల జాతర

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ గ్రామంలో అమ్మవారి బోనాల జాతరతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. బోనాలతో వీధి వాడా ఎటు చూసినా సందడే! ఎటు విన్నా అమ్మవారి నామస్మరణే. బోనాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆదివారం కుత్బుల్లాపూర్ గ్రామంలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించబడింది. గ్రామంలోని మహిళలు సంప్రదాయ వస్త్రధారణతో ప్రత్యేకంగా అలంకరించుకొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామ వీధులన్నీ బోనాల ఊరేగింపులతో మారుమ్రోగాయి. తాళం, డప్పులతో, పల్లకీతో అమ్మవారిని ఊరేగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువత, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని పండుగ వేడుకలకు మరింత వైభవం చేకూర్చారు. గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమానికి హాజరై అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ వేడుకలు గ్రామ ప్రజల ఐక్యతకు, సాంస్కృతిక విలువల పరిరక్షణకు ప్రతీకగా నిలిచాయి. గ్రామస్థుల సహకారంతో ఎంతో సాంప్రదాయబద్ధంగా, శ్రద్ధతో



బోనాల ఉత్సవం నిర్వహించడాన్ని అందరూ ప్రశంసించారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున శివసత్తుల విన్యాసాలతో పాటు పసుపు బండారులు, వేపల సువాసనల నడుమ కల్లు సాకలతో ఆ అమ్మవారికి బోనాలు సమర్పించారు.

# బిఎన్‌రెడ్డినగర్ బోనాల ఉత్సవాలలో కటికరెడ్డి అరవింద్‌రెడ్డి

## అరవింద్‌రెడ్డిని సత్కరించిన ఉత్సవ నిర్వాహకులు



వనస్థలిపరం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలో జరిగిన ఆషాడ మాస బోనాల ఉత్సవాలలో బారాస పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డివిజన్ పరిధిలోని మెడికల్ అండ్ హెల్త్ కాలనీ, స్నేహమయినగర్, కప్రాయి చెరువు కట్ట మైసమ్మ, సాయిరాంకాలనీ, ఎస్‌కెడినగర్ చౌరస్తా పోచమ్మ ఆలయం, ఆఫీసర్స్ కాలనీ, పాపిరెడ్డి కాలనీ, వెంకటేశ్వర కాలనీ, గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ, బాలాజీనగర్, సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ కాలనీలో జరిగిన బోనాల ఉత్సవాలలో అరవింద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఉత్సవ నిర్వాహకులు అరవింద్‌రెడ్డిని శాలువాలతో సత్కరించారు. సంక్షేమ సంఘం సభ్యులు, ఆలయ కమిటి సబ్యుల ఆహ్వానం మేరకు ఆలయాలను దర్శించుకొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఈ సందర్బంగా అరవింద్‌రెడ్డి తెలిపారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిజెపి బారాస పార్టీ సీనియర్ నాయకులు సుమన్‌గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు మునగాల రాఘవేందర్‌రావు, ఉపాధ్యక్షులు మనోజ్‌గౌరిశెట్టి, దయాకర్ ముదిరాజ్, పారంద శ్రీ కాంత్, సూర్యనాయక్, చందునాయక్, సురేష్, యాదగిరి రాజు, రాజు యాదవ్, రాంనాయక్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## గౌలిగూడలోని మాతేశ్వరి ఆలయంవద్ద అభ్యుదయ కళా రంజనీ ఆధ్వర్యంలో జానపద ఆర్కెస్ట్రా కార్యక్రమం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గౌలిగూడలోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కైలాష్,కార్యదర్శిశివచంద్రల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాల్లో భాగంగా అభ్యుదయ కళారంజనీ జానపద అర్కెస్ట్రా కార్యక్రమానికి స్థానిక భక్తులనుంచి విశేష ఆదరణ లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడ హరికృష్ణ ఆధ్వర్యంలో ,అభ్యుదయ కళారంజనీ బృందంచే జానపద అర్కెస్ట్రా ఉద్రాసీన్ నేతృత్వంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యుదయ కళా రంజనీ కళాకారులు అన్నె మల్లే అనిల్‌కుమార్ జవాజీ,ప్రవీణ్,డప్పు కొమురయ్య, కీ బోర్డ్ చంటి నరేష్, ప్యాడ్ సురేష్,సింగర్లు శ్రీకాంత్,రమా,సౌజన్య,డాన్సర్ కావ్య,సంధ్యలచే ప్రత్యేకంగా ప్రదర్శించిన డాన్సులు అందరిని ఎంతో ఆకట్టుకునానయి. భక్తి,జానపద గీతాలు,సినీమా గీతాలుకూడ ఆలపించి,అందరిచేత శభాష్ అనిపించుకున్నారు. ఈ కార్యక్రమాలను రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడ హరికృష్ణ



ఆదేశాలమేరకు ఆలయ ఉత్సావాల కమిటీ చైర్మన్,కైలాష్‌చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు అభ్యుదయ కళా రంజనీ ప్రతినిధులు తెలిపారు.



యూసుఫ్ గూడ డివిజన్ గ్రీన్ బావార్చి వద్ద పలారం బండి ఊరేగింపులో పాల్గొన్న మాగంటి వజ్రనాథ్, జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్

# బోనాల ఉత్సవాలలో పాల్గొన్న రవికుమార్ యాదవ్



మియాపూర్,మేజర్ న్యూస్ : ఆషాడ బోనాల పండుగ జాతర మహొత్సవంలో భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. బోనాల పండుగ సందర్భంగా మియాపూర్ డివిజన్ మక్త మహబూబ్ పేట్ దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## కార్వాన్ చౌరస్తాలోని శ్రీ దర్బార్ మైసమ్మ దేవాలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బోనాల పండుగను పురస్కరించుకుని ఆదివారం కార్వాన్ చౌరస్తాలోని చారిత్రాత్మకమైన శ్రీ దర్బార్ మైసమ్మ దేవాలయంలో అమ్మవారికి జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకంగా ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీవారు కలెక్టర్‌కు శాలువాకప్పి నటరాజస్వామి షీల్డ్‌ను అందజేసి, ఘనంగా సత్కరించారు. ప్రారంభంలో ఆలయ అర్చకులు,ప్రత్యేకగా జిల్లా కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికారు.

# గోపన్ పల్లి తండాలో బోనాల జాతర....

## శ్రీ ఈదమ్మ, పోచమ్మ తల్లులకు బోనాల సమర్పించిన భక్తులు





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి తండాలో ఆదివారం జరిగిన బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ దేవతలైన శ్రీ ఈదమ్మ, పోచమ్మ తల్లులకు మహిళలు సంప్రదాయ వేషధారణతో బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారుఉదయం నుంచే భక్తులు అమ్మవార్ల దర్శనార్థం ఆలయానికి తరలివచ్చారు. సాయంత్రం వరకు ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. గ్రామస్తులు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయానికి వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. “జై జై తల్లీ” నినాదాలతో గ్రామం మార్మోగింది.పోతురాజుల ఆటలు, డప్పులు, మేళతాళాల మోగింపుతో పల్లె పండుగ వాతావరణం నెలకొంది. ఆలయాన్ని పూలతోరణాలు, రంగవాళ్లు, దీపాలతో అద్భుతంగా అలంకరించారు.ఈ కార్యక్రమాన్ని శ్రీ ఈదమ్మ పోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.